
షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక


సంపుటి : 1  సంచిక : 308  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 24 సెప్టెంబర్ 2024  పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 01 ISSUE : 308 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 24 September 2024 PAGES : 8 PRICE : 5/-




# ఛలో బెంగుళూరు

- కేడర్‌లో బయిటపడుతున్న అసహనం
- జగన్ ఎప్పుడు అందుబాటులో ఉండకుండా బెంగళూరులో ఉండటం వల్ల ఇక్కడ క్యాడర్ నుంచి లీడర్ల వరకూ ఎలా ధైర్యంగా ఉంటారన్న ప్రశ్నలు వినపడుతున్నాయి
- ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వైఎస్ జగన్ పది సార్లు బెంగళూరుకు వెళ్లి వచ్చారు.
- ఆయన ఎక్కువ సమయం బెంగళూరులోని తన ప్యాలెస్ లోనే గడుపుతుండటం ప్రతిపక్షాల నుంచి మాత్రమే కాదు సొంత పార్టీల నుంచి విమర్శలు



**అనంతపురం**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ తరచూ బెంగళూరుకు వెళుతూ పార్టీ నేతలకు అసహనం రేపుతున్నారు. జగన్ ఎప్పుడు అందుబాటులో ఉండకుండా బెంగళూరులో ఉండటం వల్ల ఇక్కడ క్యాడర్ నుంచి లీడర్ల వరకూ ఎలా ధైర్యంగా ఉంటారన్న ప్రశ్నలు వినపడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత వైఎస్ జగన్ పది సార్లు బెంగళూరుకు వెళ్లి వచ్చారు. ఎవరైనా చనిపోయినా, లేకపోయినా వరదల వంటి ఆకస్మిక ఘటనలు జరిగితే విజయవాడకు వస్తున్నారు తప్పించి ఇక్కడే ఉండి రాజకీయం చేయడానికి జగన్‌కు మనసొప్పడం లేదంటున్నారు. ఆయన ఎక్కువ సమయం బెంగళూరులోని తన ప్యాలెస్ లోనే గడుపుతుండటం ప్రతిపక్షాల నుంచి మాత్రమే కాదు సొంత పార్టీల నుంచి విమర్శలు వినిపిస్తున్నాయి.వైఎస్ జగన్ ఓటమి నుంచి - మిగతా3లో



## తిరుమల లడ్డూల కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్రం సీరియస్

- తమిళనాడు కంపెనీకి షోకాజ్ నోటీసులు..!
- నాలుగు కంపెనీల నుంచి నెయ్యి నమూనాలను కేంద్రం సేకరించి ల్యాబ్‌కు పంపింది
- ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా కల్తీ నెయ్యి వినియోగం అంశం



## ప్రేమతోనే విద్వేషాన్ని అధిగమించగలం

- దేశంలో విద్వేషం, హింసను వ్యాప్తి చేస్తున్న బీజేపీ-ఆర్ఎస్ఎస్
- వాళ్లు ఎక్కడికి వెళ్లినా కులాలు, మతాలు, రాష్ట్రాలు, భాషల మధ్య విభజనలు తెచ్చి ఘర్షణలను ప్రోత్సహిస్తారు
- పహారీ, గుజ్జర్ కమ్యూనిటీల మధ్య చీలికలు తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నాలు
- ఒకవైపు విద్వేష వ్యాప్తి చేస్తున్నవారు ఉన్నారు
- మరోవైపు ప్రేమను ప్రమోట్ చేస్తున్నవారు ఉన్నారు.
- లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ

# టీటీడీ ఆస్తులను దోచేందుకు ప్రయత్నం

- అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే ప్రయత్నించింది
- టీటీడీని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనేది బయటకు తీస్తాం
- తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది
- టీటీడీ ఆస్తుల విషయంలో గతంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ




**అమరావతి**

తిరుమల శ్రీవారి ఆస్తుల పరిరక్షణ బాధ్యత కూటమి ప్రభుత్వానిదే అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారని అన్నారు. ఆ ఆస్తులను వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన టీటీడీ పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసిందని ఆరోపణలు చేశారు. జగన్ ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ జరిపించాలని - మిగతా3లో



## జెత్వానీ కేసులో కీలక పరిణామం

- ముగ్గురు ఐపీఎస్ లను నిందితులుగా చేర్చిన పోలీసులు
- నేడు కుక్కల విద్యాసాగర్ ను మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచిన పోలీసులు
- రిమాండ్ రిపోర్టులో ఐపీఎస్ ల పేర్లు
- ఏ2, ఏ3, ఏ6లుగా పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా, విశాల్ గున్నీ



## ఆది పోక్సో నేరమే

- చైల్డ్ పోర్న్ వీడియోలు వీక్షించడం, డౌన్‌లోడ్ చేయడం..పోక్సో చట్టం కిందకు వస్తాయి
- మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును తోసిపుచ్చిన సుప్రీంకోర్టు
- చిన్నారులపై లైంగిక వేధింపులను అడ్డుకునే చట్టానికి సంబంధించిన విషయంలో సుప్రీం తీర్పు కీలకం



## పురందేశ్వరికి కీలక బాధ్యతలు

- కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్ గా పురందేశ్వరి
- రెండేళ్ల పాటు పదవిలో కొనసాగనున్న రాజమండ్రి ఎంపీ
- లోక్ సభ స్పీకర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ

# జనసేనలోకి వలసలు

- వలసల సీజన్ మొదలైంది. ప్రస్తుతానికి బాలినేని, సామినేని కనిపిస్తున్నా..
- మరికొందరు జంపింగ్ చేసేందుకు రెడీ అవుతున్నారని ప్రచారం
- అసలు చేరికలపై సేనాని వ్యూహమేంటి?
- కూటమి పార్టీల ఏకాభిప్రాయంతోనే ఈ జంపింగ్స్ జరుగుతున్నాయా?
- వైసీపీ అధ్యక్షుడు జగన్ తీరుపై ఆ పార్టీ సీనియర్ నాయకులు పలువురు ఆగ్రహం



**విజయవాడ**

వైసీపీ టూ జనసేన వలసల సీజన్ మొదలైంది. ప్రస్తుతానికి బాలినేని, సామినేని కనిపిస్తున్నా.. మరికొందరు జంపింగ్ చేసేందుకు రెడీ అవుతున్నారని ప్రచారం జరుగుతోంది.. ఎన్నికల ప్రచార సమయంలోనే జగన్‌కి జనసేనాని వార్నింగ్ ఇచ్చారు. గుర్తు పెట్టుకో.. నెత్తిన కాలేసి తొక్కకపోతే, నా పేరు పవన్ కాదని పవర్‌ఫుల్ పంచ్ విసిరారు.. ఇప్పుడు ఓటమి భారం నుంచి జగన్ పూర్తిగా తేరుకోకముందే.. పవన్ అన్నంత పనీ చేస్తున్నారు. అసలు చేరికలపై సేనాని వ్యూహమేంటి? కూటమి పార్టీల ఏకాభిప్రాయంతోనే ఈ జంపింగ్స్ జరుగుతున్నాయా?వైసీపీ అధ్యక్షుడు జగన్ తీరుపై ఆ పార్టీ సీనియర్ నాయకులు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ పార్టీని వీడుతున్నారు. ఓటమి తర్వాత కూడా జగన్ వైఖరిలో ఎలాంటి మార్పూ లేదని అసంతృప్తి వ్యక్తం - మిగతా3లో

# టీటీడీ ఆస్తులను దోచేందుకు ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

పవన్ కళ్యాణ్ కోరారు.
భక్తులు ఇచ్చిన ఆస్తులను విక్రయించాలని గత టీటీడీ పాలక మండలి నిర్ణయించి ప్రకటన కూడా ఇచ్చిందని గుర్తుచేశారు. అసలు నాటి పాలక మండలి స్వామి వారి ఆస్తులను పరిరక్షణ కంటే పప్పుబెల్లాల్లా అమ్మేయడానికే ప్రయత్నించిందని మండిపడ్డారు. టీటీడీని ఆ విధంగా నడిపించింది ఎవరు? అనేది బయటకు తీస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి వారి ఆస్తులను గత పాలక మండళ్లకు నేతృత్వం వహించినవారు కాపాడారా? వాటిని అమ్మేశారా? అనే సందేహాలు భక్తులకు వస్తున్నాయని పవన్ కళ్యాణ్ అన్నారు. తిరుమల శ్రీవారి ఆస్తులను పరిరక్షించే బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. టీటీడీ ఆస్తుల విషయంలో గతంలో చేసిన నిర్ణయాలపై సమగ్ర విచారణ చేయించాలని సీఎం చంద్రబాబుని పవన్ కళ్యాణ్ కోరారు. గత పాలక మండలి తమిళనాడులో 23 ఆస్తులను వేలం ద్వారా విక్రయించాలని చూసిందని అన్నారు. ఆ ఆస్తుల విలువ రూ. 23.92 కోట్లుగా లెక్కగట్టారని చెప్పారు. టీటీడీ ఆస్తుల విక్రయం ద్వారా రూ. 100 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకోవాలని



ప్రయత్నించిందని చెప్పారు. చాలా ప్రాంతాల్లో ఉన్న టీటీడీ ఆస్తులను దోచేందుకు వైసీపీ నేతలు ప్రయత్నించారని పవన్ కళ్యాణ్ ఆరోపించారు. ఆ రోజు ప్రతిపక్ష స్థానంలో ఉన్న పార్టీలు, పలు హిందూ ధార్మిక సంస్థలు బాధ్యతగా, బలంగా స్పందించాయని పవన్ కళ్యాణ్ చెప్పారు.
తిరుమల శ్రీవారికి రాజులు, భక్తులు కొన్ని శతాబ్దాలుగా నగలు, ఆభరణాలు అందజేశారని తెలిపారు. ఆ ఆభరణాల జాబితాను కూడా పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబును పవన్ కళ్యాణ్ కోరారు. స్థిరాస్తులను అమ్మేయాలని చూసినవారు శ్రీవారి ఆభరణాలు, బంగారం విషయంలో కూడా కచ్చితంగా ఉన్నారా లేదే అనేదానిపై దృష్టిపెట్టాలని అన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ప్రతి భక్తుడి నుంచి స్పెషల్ దర్శనం కోసం రూ. 10,500 తీసుకున్నారని.. భక్తులకు మాత్రం బిల్లు రూ. 500కే ఇచ్చారని చెప్పారు. ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి వచ్చిన ఆదాయాన్ని నాటి పాలక మండళ్లు ఎటు మళ్లించాయో కూడా విచారణ చేపట్టాలని పవన్ కళ్యాణ్ కోరారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా అటు కశ్మీర్ నుంచి ఇటు బెంగాల్ వరకూ ఆలయాలు నిర్మిస్తామని అప్పటి పాలకులు చెప్పారని అన్నారు. అసలు ఆ ఆలయాలు ఎవరి ద్వారా నిర్మాణం చేపట్టారు? ఆ సంస్థ ఏమిటి? అనే అంశాలపై సీఎం చంద్రబాబు విచారణ చేపట్టాలని కోరారు. ఎంత మేరకు శ్రీవాణి ట్రస్ట్ ఆదాయం మళ్లించారో భక్తులకు తెలియజేయాలని అన్నారు. దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న అన్ని ఆలయాలు, సత్రాల ఆస్తుల విషయంలోనూ ఒక సమీక్ష చేయాలని కోరారు. ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టిన గత పాలకులు దేవుడి మాన్యాలు, ఆస్తుల జోలికి వెళ్లకుండా ఉంటారా అనే సందేహం ప్రజల్లో ఉందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## పురందేశ్వరికి కీలక బాధ్యతలు



ఏపీ బీజేపీ చీఫ్, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరికి కేంద్రం కీలక బాధ్యతలు అప్పగించింది. కామన్వెల్త్ మహిళా పార్లమెంటరీ స్టీరింగ్ కమిటీ చైర్ పర్సన్‌గా నియమించింది. ఈ మేరకు లోక్ సభ స్పీకర్ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. పురందేశ్వరి ఈ పదవిలో 2026 వరకు కొనసాగనున్నారు. తాజా నియామకం నేపథ్యంలో, పురందేశ్వరికి కేంద్ర మంత్రి పదవి వస్తుందన్న ఊహాగానాలకు తెరపడినట్టయింది. కాగా, పురందేశ్వరి కామన్వెల్త్ పార్లమెంటరీ కమిటీ భారత ప్రాంతీయ ప్రతినిధిగానూ నామినేట్ అయ్యారు.

# శ్రీవారి లడ్డూ ప్రసాదంపై ఇక అనుమానాలు అక్కర్లేదు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలు వద్దని టీటీడీ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు తెలిపారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం చేశామని పేర్కొన్నారు. పవిత్రోత్సవాల ముందు జరిగిన దోషం.. పవిత్రోత్సవాలతో పోయిందని అన్నారు.



మార్చిన నెయ్యితోనే ప్రసాదాలు తయారు చేశామని చెప్పారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిశాయనే వార్తలు ఇటీవల పెద్ద దుమారం రేపాయి. ఈ క్రమంలో జరిగిన మహా పాపానికి పరిహారంగా తిరుమల శ్రీవారి ఆలయంలో శాంతి హోమం, పంచగవ్య ప్రోక్షణ నిర్వమించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు మాట్లాడుతూ.. ఆలయంలోని అన్ని విభాగాల్లో ప్రోక్షణ కార్యక్రమాలు చేశామని తెలిపారు. ప్రసాదాల తయారీ కేంద్రాల్లోనూ ప్రోక్షణ చేస్తున్నామని అన్నారు. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతి హోమం, ప్రోక్షణతో తొలగుతాయని అన్నారు. చివరగా పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగిపోతాయని చెప్పారు.

# ఛలో బెంగుళూరు..

-మొదటిపేజీ తరువాయి

ఇంకా బయటపడలేకపోతున్నారు. తన పార్టీ ఎందుకు దారుణ ఓటమి పాలయిందో తెలుసుకోలేకపోతున్నారు. ఏ పార్టీకైనా క్యాడర్ పటిష్టంగా ఉంటేనే నేతలు ముందుకు వస్తారు. కానీ క్యాడర్ లోనే నైరాశ్యం అలుముకుంటే అది తిరిగి సాధించాలంటే చాలా కష్టతరమైన విషయం. 2014 నుంచి 2019 వరకూ వైసీపీకి పటిష్టమైన క్యాడర్ ఉండేది. ఎలాంటి క్యాడర్ అంటే జగన్ మీద ఈగ వాలితే చాలు రోడ్డు మీదకు వచ్చి ఆందోళన చేసేంతగా. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ తీరులో పూర్తిగా మార్పు వచ్చింది. అసలు వైసీపీ క్యాడర్ తనకు అవసరం లేదని, తన ఫొటోయే తనను మళ్లీ అందలం ఎక్కిస్తుందని భ్రమలో పడ్డారు. దాని ఫలితాన్ని 2024 ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల్లో చూశారు. పల్నాడు, రాయలసీమ వంటి బలమున్న ప్రాంతాల్లో కూడా పోలింగ్ కేంద్రాల్లో వైసీపీ క్యాడర్ పత్తా లేరు. దీనికి కారణం జగన్ చేసుకున్న నిర్వాకమే. అది కొందరి నేతలు ఓటమి తర్వాత బాహాటంగా అంగీకరించారు. ఈ విషయాన్ని కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి వంటి నేతలు బహిరంగంగానే చెప్పారు. 2029 ఎన్నికల్లో మళ్లీ పార్టీ అధికారంలోకి రావాలంటే బలమైన క్యాడర్ నియోజకవర్గాల్లో అవసరం. 2014 నాటి సీన్ ను జగన్ క్రియేట్ చేసుకోవాల్సి ఉంటుంది. అందుకు ఏం చేయాలన్న దానిపై ఆలోచన చేయకుండా వైఎస్ జగన్ బెంగళూరులోనే మకాం వేస్తే ప్రయోజనం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు మరోవైపు కీలక నేతలు వైసీపీ నుంచి వెళ్లిపోతున్నారు. దగ్గర వాళ్లు కూడా దూరమవుతున్నారు. ఎవరినీ సముదాయించాల్సిన అవసరం లేదన్న నిర్ణయానికి వైఎస్ జగన్ వచ్చినట్లుంది. వెళ్లే వాళ్లకు గుడ్ బై చెప్పడం మినహా వారిని బతిమాలి.. బుజ్జగించి ఉంచుకోవాల్సిన అవసరం ఏంటన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నట్లు కనపడుతుంది. అయితే అదే సమయంలో నియోజకవర్గంలో ముఖ్య నేతలు కూడా పార్టీని వదలిపెట్టి వెళ్లి పోతున్నారు. నేతలంటే వచ్చే ఎన్నికల నాటికి ఎవరికో ఒకరికి టిక్కెట్లు ఇచ్చే అవకాశముంటుంది. కానీ ముఖ్యమైన నేతలు జారిపోతే అలాంటి వారు తయారు చేసుకోవడానికి చాలా శ్రమించాల్సి ఉంటుంది. అంతేకాదు సమయం కూడా తీసుకుంటుంది. రేపు పోలింగ్ కేంద్రాల వద్ద ఉండాల్సిన క్యాడర్ బలహీనపడిపోతే పార్టీని ఆ దేవుడే రక్షించాలి తప్ప ఎవరూ కాపాడలేరన్న టాక్ బలంగా ఫ్యాన్ పార్టీలో నడుస్తుంది. బెంగళూరులో ఏముందని అక్కడకు వెళ్లి కూర్చోకపోతే..తాడేపల్లిలో క్యాడర్ కు అందుబాటులో ఉండి ప్రతి రోజూ నేతలతో సమావేశమవ్వడం, లేదా జిల్లాల పర్యటనలకు శ్రీకారం చుట్టడం వల్ల కొంత ధైర్యాన్ని ఇచ్చినట్లవుతుంది. ఇప్పటికే అధికార పార్టీ దూకుడుకు వైసీపీ నేతలు, క్యాడర్ తట్టుకోలేకపోతున్నారు. వైసీపీలో ద్వితీయ శ్రేణి నాయకులు ఆర్థికంగా ఇప్పటికే నష్టపోయి ఉన్నారు. ప్రధాన సామాజికవర్గాలు కూడా దూరమయ్యాయి. బెంగళూరును వదలకపోతే జగన్ కు రానున్న కాలంలో కష్టమే తప్ప ఎలాంటి ప్రయోజనం ఉండదన్న కామెంట్స్ మాత్రం ఆ పార్టీలో జోరుగా వినిపిస్తున్నాయి. వైసీపీ సోషల్ మీడియా కూడా బలహీనం కావడంతో వాయిస్ లేకుండా పోయింది.

# జనసేనలోకి వలసలు

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్నారు. జనసేనలో చేరేందుకు ఆ పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌ను కలువనున్నారు. మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి కృష్ణా జిల్లా వైసిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను గుంటూరు జిల్లా మంగళగిరిలోని జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో విడివిడిగా కలిసి ఆయనతో చర్చించారు. పార్టీలో చేరతామని ప్రతిపాదించారు. అందుకు పవన్‌కల్యాణ్ అంగీకరించారు. సెప్టెంబర్ 22న జనసేనలో చేరుతున్నట్లు సామినేని ఉదయభాను ప్రకటించారు. ఒంగోలులో పవన్‌కల్యాణ్ సమక్షంలో తాను, తన అనుచరులంతా జనసేనలో చేరుతున్నామని మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి వెల్లడించారు ? వైఎస్ తనకు రాజకీయ భిక్ష పెట్టారని.. ఆ కుటుంబం పట్ల గౌరవంతోనే జగన్ కోసం రాజీనామా చేశామని పేర్కొన్నారు. రాజశేఖరరెడ్డిపై గౌరవంతోనే జగన్‌ను ఇంత కాలం భరించానని.. ఎన్నికల్లో పార్టీ ఓడిపోయినా ఇప్పటికీ జగన్ మారలేదని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలోనే పవన్‌కళ్యాణ్ పవర్ ఫుల్ ఛాలెంజ్ చేశారు. జగన్‌ను అధ:పాతాళానికి తొక్కకపోతే తన పేరు పవనే కాదని బహిరంగ సభా వేదికపై నుంచి సవాల్ విసిరారు. దానికి తగ్గట్లే అసెంబ్లీలో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేయడంలో కీ రోల్ పోషించారు. జనసేన వైసీపీ కంటే పెద్ద



పార్టీగా అవతరించింది. ఇక ఇప్పుడు ప్రచారంలో సవాల్ చేసినట్లు జగన్ పార్టీని నామరూపాలు లేకుండా చేసే పనిలో పడినట్లు కనిపిస్తున్నారు. జనసేనలో చేరికకు రెడీ అయిన సామినేని, బాలినేని ఆషామాషీ నేతలు కాదు. ఇద్దరూ వైఎస్ఆర్ సీఎం కాక ముందు నుంచి ఆయనకు సన్నిహితులే. వైఎస్ పీసీసీ అధ్యక్షుడిగా పాదయాత్ర చేసినప్పుడు ఆయనతో కలిసి నడిచారు.. వైసీపీ ఆవిర్భావం నుంచి జగన్ వెంటే ఉన్నారు .. పైగా బాలినేనికి జగన్‌తో బంధుత్వం కూడా ఉంది. అలాంటి వారు వైసీపీకి గుడ్‌బై చెప్పడం ఆ పార్టీ కేడర్‌ను డైలమాలో పడేస్తోందంట. బాలినేని, సామినేనిల బాటలో మరో 25 మంది మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే వైసీపీ నుంచి వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు మూడు మిత్రపక్షాల ప్రతినిధులు కలిసి చర్చించుకున్న తర్వాతే నిర్ణయం తీసుకుంటున్నారంట. వైసీపీ నుంచి వస్తున్న వారిని చేర్చుకోవాలా? వద్దా అని నిర్ణయించడానికి ముగ్గురితో కమిటీ కూడా వేశారంట. కూటమి ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న బిజెపి నేత సత్యకుమార్ యాదవ్, జనసేన సీనియర్ నాదేండ్ల మనోహన్, టీడీపీ నుంచి నారా లోకేష్ ఆ స్క్రూటినీ కమిటీలో మెంబర్లుగా ఉన్నారంట. ఆయా పార్టీల్లో ఆ ముగ్గురు కీలక నేతలే అవ్వడంతో.. వారు ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకున్న తర్వాతనే ఏ పార్టీలో చేర్చుకోవడానికైనా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారంట.. మొత్తానికి పవన్ ఛాలెంజ్‌కి తగ్గట్లే కూటమి పార్టీలు వైసీపీని ఖాళీ చేసే దిశగా పావులు కదుపుతున్నట్లు కనిపిస్తున్నాయి.

## కల్తీ లడ్డూ వివాదం.. తిరుమల ఆలయం ముందు ప్రమాణం చేయనున్న భూమన

**కలకలం రేపుతున్న తిరుమల లడ్డూ వ్యవహారం**

**తన హయాంలో తప్పిదాలు జరగలేదని నిరూపించుకునేందుకు సిద్ధమైన భూమన**

**పుష్కరిణిలో స్నానం చేసి, ఆలయం ముందు ప్రమాణం చేయనున్న భూమన**

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యిని వాడారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంతో తిరుమలను నాశనం చేశారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవారి ఆలయం ముందు ప్రమాణం చేసేందుకు టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సిద్ధమయ్యారు. కాసేపట్లో ఆయన ప్రమాణం చేయబోతున్నారు. తన పదవీ కాలంలో ఎలాంటి పొరపాట్లు జరగలేదని నిరూపించుకునేందుకు సిద్ధమయ్యారు. కాసేపట్లో ఆయన తొలుత తిరుమల పుష్కరిణిలో స్నానం చేస్తారు. అనంతర అఖిలాండం వద్ద కర్పూర నీరాజనం అందిస్తారు. ఆ తర్వాత శ్రీవారి ఆలయం ఎదుట ప్రమాణం చేయనున్నారు.

## జెత్వానీ కేసులో కీలక పరిణామం..




ముంబై హీరోయిన్ జెత్వానీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులను పోలీసులు నిందితులుగా చేర్చారు. ఈ కేసులో కీలక నిందితుడు కుక్కల విద్యాసాగర్ ను ఈ తెల్లవారుజామున పోలీసులు మేజిస్ట్రేట్ ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో సీనియర్ ఐపీఎస్ అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, కాంతి రాణా తాతా, విశాల్ గున్నీలను నిందితులుగా చేర్చారు. ఈ కేసులో ఏ1గా విద్యాసాగర్, ఏ2గా పీఎస్సార్ ఆంజనేయులు, ఏ3గా కాంతి రాణా, ఏ4గా వెస్ట్ జోన్ మాజీ ఏసీపీ హనుమంతరావు, ఏ5గా ఇబ్రహీంపట్నం మాజీ సీఐ సత్యనారాయణ, ఏ6గా విశాల్ గున్నీ పేర్లను పేర్కొన్నారు. మరోవైపు, కుక్కల విద్యాసాగర్ కు కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. విద్యాసాగర్ ను విచారిస్తే పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ కేసులో పలు నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉన్న నేపథ్యంలో ముగ్గురు ఐపీఎస్ అధికారులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కాంతి రాణా తాతా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. రేపటి వరకు కాంతి రాణాపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. ఆయన ముందస్తు బెయిల్ పై హైకోర్టు రేపు తీర్పును వెలువరించనుంది.

## తిరుమల లడ్డూల కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్రం సీరియస్..



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వేంకటేశ్వరస్వామి ఆలయానికి నెయ్యి సరఫరా చేసిన ఓ కంపెనీకి కేంద్ర ఆరోగ్యమంత్రిత్వ శాఖ సోమవారం నోటీసులు జారీ చేసింది. ఆలయానికి సరఫరా చేసిన నెయ్యి నాణ్యత పరీక్షల్లో విఫలం కావడంతో షోకాజ్ నోటీసులు పంపింది. నాలుగు కంపెనీల నుంచి నెయ్యి నమూనాలను కేంద్రం సేకరించి ల్యాబ్‌కు పంపింది. ఇందులో ఓ కంపెనీ నాణ్యత పరీక్షల్లో విఫలం కావడంతో నోటీసులు చేసింది. అయితే, తమిళనాడులో ఏఆర్ డెయిరీకి నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది. ప్రస్తుతం తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం అంశం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో వినియోగించిన నెయ్యిలో జంతువుల కొవ్వులు ఉన్నాయని ల్యాబ్ నివేదికలో తేలిందని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించిన విషయం తెలిసిందే. లడ్డూల వ్యవహారంలో ఏపీలో అధికార కూటమి ప్రభుత్వం, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నది. కల్తీ నెయ్యి అంశంపై దర్యాప్తు చేసేందుకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఐజీపీ, అత్యకంటే ఎక్కువ ర్యాంకు అధికారులతో సిట్‌ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సిట్ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని.. ఆ తర్వాత గతంలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు.

## శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం.. సుప్రీంకోర్టులో సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్



తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. లడ్డూ తయారీకి జంతువుల కొవ్వుతో కల్తీ చేసిన నెయ్యి వాడారన్న వార్త ఇప్పుడు కలకలం రేపుతోంది. జాతీయ స్థాయిలో దీనిపై చర్చ జరుగుతోంది. ఇటు ఈ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లోనూ తీవ్ర దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చూపించిన ల్యాబ్ రిపోర్ట్స్ వివాదాలకు కేంద్ర బిందువుగా మారాయి. ప్రపంచ నలుమూలలకు చెందిన కోట్లాది మంది భక్తులు కల్తీ లడ్డూ విషయమై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది మంది ఆరాధ్య దైవమైన వేంకటేశ్వరుడి తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనే విషయాన్ని భక్తులు జీర్ణించుకోవడం కష్టంగా మారింది. దీనికి కారణమైన బాధ్యులను కఠినంగా శిక్షించాలంటూ సామాన్యుల నుంచి సెలబ్రిటీల వరకు కోరుతున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. సీఎం చంద్రబాబు చేసిన ఆరోపణలపై వెంటనే విచారణ జరపాల్సిందిగా బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యస్వామి మాట్లాడుతూ... తిరుమల ప్రసాదం లడ్డూపై చంద్రబాబు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ ఆరోపణలు భక్తులను గందరగోళానికి గురి చేస్తున్నాయన్నారు. సమగ్ర విచారణ కోసం ఓ కమిటీని వేయాలని పిటిషన్‌లో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు. నిజానిజాలు బయటకు రావాలనే ఉద్దేశంతో అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఇదిలాఉంటే.. శ్రీవారి లడ్డూ కల్తీ వ్యవహారంపై టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఏపీ హైకోర్టులో ఓ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై కోర్టు ఇవాళ మధ్యాహ్నం 2.15 గంటలకు విచారణ జరపనుంది.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు | తెలుగు దినపత్రిక
ప్రకాశం

# స్వర్ణాంధ్ర ఏ 2047 మిషన్‌లో భాగస్వాములు కండి



**క్యూఆర్ కోడ్ ద్వారా ఆలోచనలు, సలహాలను పంచుకోండి**

**జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా పిలుపు**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 23)**

స్వర్ణాంధ్ర ఏ 2047 దార్శనికత పత్రం, ఆర్థిక, సామాజిక అభివృద్ధితో పాటు వాతావరణ సుస్థిరతపై దృష్టిసారిస్తూ 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భారత్‌కు ఓ పెద్ద వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రూపొందించే ప్రణాళిక అని, నవంబర్ 1న ఈ పత్రాన్ని ఆవిష్కరించేందుకు ప్రభుత్వం సన్నాహకాలు చేస్తోందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని (తరువాయి 4లో...)




# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**(షణ్ముఖ వెలుగు, పామూరు, వెలిగండ్ల, సెప్టెంబర్ 23)**

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోన్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. సోమవారం కనిగిరి నియోజక వర్గం, పామూరు, వెలిగండ్ల లలో ఏర్పాటుచేసిన "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పామూరు మండల కేంద్రంలో 5 కోట్ల రూపాయలతో నిర్మించనున్న 23 అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి సీ.ఎస్.పురం మండలం, మెట్టపాలెంలోని శ్రీ శ్రీ శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానంలో జరుగుచున్న స్వామి వారి ఆరాధన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి వెలిగండ్ల మండలం, నాగిరెడ్డిపల్లిలో కోటి 87 లక్షలతో నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వెలిగండ్ల మండల కేంద్రంలోని ఎస్ సీ కాలనీలో 65 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. రూ.43.60 లక్షలతో నిర్మించిన సచివాలయం భవనాన్ని, 21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి ప్రారంభించారు. శ్యామల వెంకట రెడ్డి పౌండేషన్ ఆద్వర్యంలో నిర్మించిన బస్ షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మొక్కలను నాటారు. (తరువాయి 4లో...)

# కొంతమంది నన్ను రెచ్చగొట్టినా.... నేను రెచ్చిపోను

- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- అటు రాష్ట్రం, ఇటు నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధే నా లక్ష్యం
- నెల్లూరు 52వ డివిజన్‌లో అట్టహాసంగా ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం
- రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకెళుతున్న సీఎం చంద్రబాబునాయుడు
- పిచ్చితుగ్లక్ పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్
- నెల్లూరును ఓ ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు
- సింహపురి ప్రజల రుణం తీర్చుకుంటానన్న రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణకు ఘనస్వాగతం పలికిన ప్రజలు
- మా జోలికి వస్తే... మేమేంటో చూపిస్తామని హెచ్చరించిన కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి




**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)**

కొంతమంది నన్ను రెచ్చగొట్టాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోనని, ఆ అవసరం కూడా నాకు లేదని, చట్టాలు ఉన్నాయి వాటి పని అవి చేసుకుని పోతాయని సుతిమెత్తగా కొందరికీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తనదైన శైలీలో హితబోధ చేశారు. నెల్లూరు 52వ డివిజన్ రంగనాయకులపేటలోని రైలువీధి, తదితర ప్రాంతాల్లో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి మంత్రి నారాయణ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని అట్టహాసంగా చేపట్టారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రికి స్థానిక నాయకులు, ప్రజలు పూలవర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.

డివిజన్‌లో ఇళ్ల వద్దకు వెళ్లిన మంత్రి ప్రజలకు కరపత్రాలను అందజేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. సమస్యలేమైనా ఉంటే అక్కడికక్కడే పరిష్కరించేలా కమిషనర్ సూర్యతేజను ఆదేశించారు. ప్రజలతో మాట్లాడుతూ, చిన్నారులను పలకరిస్తూ, పెద్దల యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూ మంత్రి నారాయణ పర్యటన డివిజన్‌లో ఉత్సాహంగా కొనసాగింది. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలన 100 రోజులు పూర్తయిన క్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ప్రజలకు చేసిన మేలేంటో తెలియజేస్తున్నామని చెప్పారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వపరిపాలన ఉంటుందన్నారు. (తరువాయి 4లో...)

# మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 23)**

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మరోసారి మానవత్వం చాటారు. సోమవారం తన క్యాంపు కార్యాలయం నుండి ప్రకాశం భవనానికి వస్తున్నప్పుడు ఒంగోలులోని చర్చి సెంటర్లో బ్రతుకుతెరువుకోసం సుమారు 5, 6 సంవత్సరముల వయస్సు కలిగి గాంధీజీ వేషం వేసి యాచిస్తున్న ఇద్దరు చిన్నారులను, వారితోపాటు ఉన్న కుటుంబ సభ్యులను చూసి చలించి పోయారు. వారిని కలెక్టరేట్ కి పిలిపించి ప్రత్యేకంగా మాట్లాడారు. గాంధీజీ వేషం వేసిన చిన్నారుల తల్లిదండ్రులతో కలెక్టర్ మాట్లాడగా ఇద్దరు బిడ్డలతోపాటు తమకు నెల రోజుల పాప కూడా ఉందని వారు తెలిపారు. తమ స్వంత ఊరు అనంతపురం జిల్లా గుంతకల్లు అని వారు చెప్పారు. ఈ కుటుంబంతోపాటు ఒక విధవరాలు, కౌమార దశలో ఉన్న ఆమె కుమార్తె కూడా ఉన్నారు. అదే సమయంలో అక్కడికి వచ్చిన జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి వారి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో బిక్షాటన చేయించడం సరికాదనీ, వారిని స్కూలుకు పంపించాలని చెప్పారు. తాను వికలాంగుడైన కారణంగా ఇలా చిన్నారులతో బిక్షాటన చేయించవలసి (తరువాయి 4లో...)



# తెలుగుదేశం ప్రభుత్వమే వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తుంది




**అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 175 అన్న క్యాంటీన్లను ప్రారంభించాం**

**సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నాం, ఇది ప్రజా ప్రభుత్వం**

**తొలి క్యాబినెట్ లోనే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం, ఇది రైతన్నల ప్రభుత్వం**

**ఓల్టేజ్ సమస్యకు చెక్ పెట్టేలా సబ్ స్టేషన్ల నిర్మాణాలు**

**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 23)**

కనిగిరి: వెలుగొండ ప్రాజెక్ట్ ను తెలుగుదేశం పార్టీ హయాంలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ ప్రాంత సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నట్లు పేర్కొన్నారు. (తరువాయి 4లో...)

# ఎంతమంది నన్ను రెచ్చగొట్టినా.... నేను రెచ్చిపోను

**అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోను :** తిరుమల లడ్డు విషయంలో వాడాల్సిన నెయ్యి కాకుండా వేరే వాటిని వినియోగించారని ల్యాబ్‌ల్లో టెస్ట్‌లు చేయించి ప్రత్యేకంగా ప్రభుత్వం ద్వారా సిట్ వేయించి విచారణ చేపడుతున్నట్లు తెలియజేశారు. ప్రజాస్వామ్యంలో ఉన్న ప్రజాప్రతినిధులు అసెంబ్లీలో చట్టాలు చేసిన తర్వాత ఇచ్చే జీవోలకు అనుగుణంగా పని చేయాల్సి ఉంటుందని, ఇది ఎవరికైనా వర్తిస్తుందని చెప్పారు. అయితే పిచ్చితుగ్లక్ పాలన చేసిన జగన్ తమకు వ్యతిరేకంగా 13 జీవోలు ఇచ్చిందని, కానీ ఆ విషయమై కోర్టుకు వెళ్లడం తమకు న్యాయం జరిగిందన్నారు. చట్టపరంగా నిర్వహించే ఎవరైనా ఎలాంటి సంస్థలనైనా, ఇన్సిస్టూట్స్‌నైనా నడుపుకోవచ్చని తెలిపారు. గతంలో వారు ఎలా వ్యవహరించినప్పటికీ... ప్రస్తుతం మనం ఎలాంటి కుట్రద్వేషాలు లేకుండా ఉండాలని తానెప్పుడు టీడీపీ శ్రేణులకు సూచిస్తున్నానన్నారు. స్వచ్ఛమైన నెల్లూరును ప్రశాంతంగా అభివృద్ధి చేసి చూపించడమే తన ధ్యేయమని తెలిపారు. ఈ విషయంలో మావాళ్లంతా నాకు వ్యతిరేకమని, సార్ వాళ్లు గతంలో అలా చేశారు, మీరేంటి సార్ ఇలా చెబుతున్నారని అడిగినా... అలాంటి వాటికి తాను దూరంగా ఉండడంతో పాటు ప్రశాంత వాతావరణంలో నెల్లూరును ఉంచుతూ అభివృద్ధిపథంలో నడిపేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మావాళ్లందరికీ చాలా బోధించానన్నారు. జిల్లాలో ఉన్న ప్రజలందరి బాధ్యత నాపై ఉందని తెలిపారు. కొంతమంది నన్ను టెస్ట్ చేయాలని చూస్తున్నారని, అలాంటి వారి మాటలకు నేను రెచ్చిపోనని, ఆ అవసరం కూడా నాకు లేదని, చట్టాలు ఉన్నాయి వాటి పని అవి చేసుకుని పోతాయని సుతిమెత్తగా కొందరికీ మంత్రి నారాయణ తనదైన శైలీలో హితబోధ చేశారు.

**సింహపురి ప్రజల రుణం తీర్చుకుంటా**

సింహపురి ప్రజల రుణం తీర్చుకోలేనిదన్నారు. వారి అభీష్టం మేరకు గతంలో తాను పర్యటించని ప్రదేశాల్లో ప్రస్తుతం తిరుగుతూ ప్రజలకు ఏమి కావాలో ఆ పనులను వెంటనే చేయించేలా అధికారులను ఆదేశిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతాల్లో ప్రధానంగా డ్రైనేజీలో సిల్ట్ తీయించమని ప్రజలు కోరడంతో ఆ మేరకు చర్యలు చేపడుతున్నామన్నారు. అసలు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయి ఉంటే ఇలాంటి సమస్యలే ఉండవన్నారు. 2014-19 టీడీపీ ప్రభుత్వహయాంలో రూ.550 కోట్లతో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి శ్రీకారం చుట్టి దాదాపు 90 శాతం మేర పనులు పూర్తిచేయించామని, కానీ గత ఐదేళ్లలో చెత్తపరిపాలన చేసిన వైసీపీ మిగిలిన 10 శాతం పనులు చేపట్టలేకపోయిందని మండిపడ్డారు. అతిత్వరలో సంగం బ్యారేజి నుంచి స్వచ్ఛమైన తాగునీరు ప్రజల ఇంటి వద్దకు తీసుకునిరావడంతో పాటు నాణ్యతగా అండర్‌గ్రౌండ్‌ను సైతం అందుబాటులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టామని, ఆ మేరకు అర్బన్ అధారిటీ నుంచి రూ.15 కోట్లు, తాగునీటి పథకం కోసం మరో రూ.3 కోట్ల నిధులు చెల్లించామని మంత్రి తెలియజేశారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేయడంతో అభివృద్ధి పనులు చేసేందుకు వీలుకావడం లేదని తెలిపారు. కేంద్రప్రభుత్వ నిధులకే కాకుండా ప్రజలకు సంబంధించిన రూ.36 వందల కోట్ల నిధులను జగన్ వాడేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ఉన్న కూటమి ప్రభుత్వం ఒక్కొక్కటిగా పునఃప్రారంభిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం మళ్లీ కేంద్రం నుంచి కూటమి ప్రభుత్వానికి రూ.300 కోట్లు ఇచ్చిందని, ఆ నిధులను పంచాయతీల అభివృద్ధికి ఖర్చు చేస్తే మళ్లీ కేంద్రప్రభుత్వం నిధులు ఇచ్చే అవకాశం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా సక్రమంగా ఖర్చు పెట్టలేని దరిద్రపు ప్రభుత్వం వైసీపీ అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ నోటిఫికేషన్, ఏకంగా పెన్షన్ల పెంపు ఓ చరిత్ర అని కొనియాడారు. ఉద్యోగులకు ఒకటవ తేదీనే జీతాలు ఇస్తున్నామని, కానీ జగన్ ప్రభుత్వంలో ఎలా ఎప్పుడు జరగలేదని దుయ్యబట్టారు. అన్నం పెట్టే రైతులు బాగుండాలని రూ.1452 కోట్ల బకాయిలను చెల్లించామని చెప్పారు. పేదోడికి 5 రూపాయలకే అన్నక్యాంటీన్లను కూటమి ప్రభుత్వం వచ్చాక పునఃప్రారంభించామన్నారు. త్వరలో రూరల్ ప్రాంతాల్లో కూడా అన్నక్యాంటీన్ల ప్రారంభం ఉంటుందని చెప్పారు. పిచ్చితుగ్లక్ జగన్ అమలు చేసిన ల్యాండ్‌టైటలింగ్ యాక్ట్‌ను కూమిప్రభుత్వం వచ్చాక రద్దు చేశామన్నారు. విజయవాడలో వచ్చిన వరదలను కేవలం పది రోజుల్లో క్లియర్ చేయించిన ఘనత ఒక్క చంద్రబాబునాయుడుకే చెందుతుందని తెలిపారు. రాష్ట్రంతో పాటు దేశ విదేశాల్లో సీఎం చంద్రబాబు పనితనాన్ని కొనియాడుతున్నారని చెప్పారు. ప్రజల నమ్మకం మేరకు సుపరిపాలన అందించడం ఒక్క చంద్రబాబునాయుడుకే దక్కుతుందని మంత్రి నారాయణ అభివర్ణించారు.

**మా జోలికి వస్తే... మేమేంటో చూపిస్తాం**

అనంతరం టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ డాక్టర్ పొంగూరు నారాయణ మంచి మంత్రి అని ప్రజలే చెబుతున్నారన్నారు. నెల్లూరులో పెన్షన్ పంపిణీలో గానీ, డీఎస్సీ విషయంలో గానీ, అన్నక్యాంటీన్లలో, ల్యాండ్‌టైటలింగ్ విషయంలో గానీ మంత్రి నారాయణ మార్క్ ఉందని కొనియాడారు.

రాష్ట్రాభివృద్ధిని ఆకాంక్షించే వారిలో మొదటి వ్యక్తి నారా చంద్రబాబు అయితే... రెండవ వ్యక్తి డాక్టర్ పొంగూరు నారాయణ అని కొనియాడారు. గతంలో నెల్లూరులో వరదల సమయంలో, ప్రస్తుతం విజయవాడలో వరదల విషయంలో గానీ మంత్రి నారాయణ కృషి ఎనలేదన్నారు. దేవుడులాంటి నారాయణను విమర్శించేందుకు నోరెలా వస్తుంది అంటూ మాజీ మంత్రి అనీల్‌పై తనదైన శైలీలో విరుచుకుపడ్డాడు. ఎన్నికల తర్వాత ప్రజలను వదిలేసి వెళ్లిపోయిన నువ్వా మాట్లాడేది అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ప్రజలు అసహించుకుంటున్న పాలనలో ఉన్న నువ్వా మాట్లాడేది అంటూ వ్యాఖ్యానించారు. చేతగాని అనీల్ లాంటి వారు ఏమీ చేయలేరంటూ, మా జోలికి వస్తే... మేమేంటో చూపిస్తామని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు.

# తెలుగుదేశం ప్రభుత్వమే వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేస్తుంది



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి కనిగిరి నియోజకవర్గంలో పర్యటించారు. స్థానిక చాకిరాల గ్రామ పంచాయతీలో 3 కోట్ల రూపాయలతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం సబ్ స్టేషన్ ఆవరణలో మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే అనేక మంచి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. తొలి క్యాబినెట్ లోనే చర్చించి ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ ను రద్దు చేసి రైతుల భూమికి భద్రత, భరోసా కల్పించినట్లు మంత్రి తెలిపారు. అలాగే పేదల ఆకలి తీర్చేందుకు రాష్ట్రంలో 175 అన్నా క్యాంటీన్ లను తిరిగి ప్రారంభించడం జరిగిందన్నారు. కనిగిరి నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రంగంపై ముఖ్యంగా బోర్ల పై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఆర్డిఎస్ స్కీమ్ కింద రూ. 70 కోట్లతో చేపట్టిన విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. స్థానిక రైతాంగం కొత్త సబ్ స్టేషన్స్ కావాలని కోరారని తెలిపారు. ప్రాధాన్యతా క్రమంలో కొత్త సబ్ స్టేషన్స్ మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. అలాగే కనిగిరి నియోజక వర్గ పరిధిలో పాడైన విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఇటీవల కనిగిరి నియోజక వర్గంలో విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించడం బాధాకరమని, ఈ విషయాన్ని వెంటనే శాసన సభ్యులు ఉగ్ర నరసింహా రెడ్డి నా దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి వారి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా త్వరగా అందేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అలాగే ఇలాంటి సంఘటనలకు సంబంధించి పెండింగ్ లో వున్న కేసులను క్లియర్ చేసి బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఇటీవల విద్యుత్ లైన్ తెగి ముగ్గురు మరణించిన సందర్భంగా వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి 5 లక్షల రూపాయల చెక్కును మంత్రి గొట్టిపాటి రవికుమార్ అందచేసారు. అనంతరం 6 మంది షిఫ్ట్ ఆపరేటర్లకు మంత్రి నియామక పత్రాలను అందచేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్‌శాఖ ఎస్ఈ కెవిజి సత్యనారాయణ, ఆర్డీఓ జాన్ ఇర్విన్, విద్యుత్‌శాఖ డిఈ హరిబాబు, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, స్థానిక నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్



వచ్చినదని ఆ బిడ్డల తండ్రి తెలిపారు. అనంతరం ఒంగోలు కమిషనర్ వెంకటేశ్వర రావు, మెప్మా పి.డి. రవికుమార్ ను అక్కడకు పిలిపించి ఈ రెండు కుటుంబాల వారిని తక్షణమే రిమ్స్ ప్రాంగణంలోని పట్టణ నిరాశ్రయుల భవనానికి తరలించాలని కలెక్టర్ చెప్పారు. వీరికి కొత్త దుస్తులు ఇప్పించి అవసరమైన వైద్య పరీక్షలు చేయించాలని, పసి పాపకు వ్యాక్సినేషన్ వేయించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ రెండు కుటుంబాల వారికి కొత్త దుస్తులు ఇప్పించి ఆటోలో ఒంగోలు జి.జి. హెచ్ కి తీసుకెళ్లి అవసరమైన వైద్య పరీక్షలు చేయించి నిరాశ్రయుల భవనంలో వసతి కల్పించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ వికలాంగునికి ఒక వీల్ ఛెయిర్ నుకూడా అందజేశారు.



# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది







ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెడుతూ చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడంలో ఈ వంద రోజుల పాలన దానికి ఉదాహరణ అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించేందుకే ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాల ద్వారా ప్రజా వేదికలను నిర్వహిస్తున్నామన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమం సాధించి, మొదటి వంద రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది మన కూటమి ప్రభుత్వం" అని పేర్కొన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందన్నారు. పింఛను మొత్తాన్ని ఒకేసారి రూ.1000 పెంచి... రూ.4వేలు చేయడంతో పాటు, ఎన్డీయే అధికారంలోకి వచ్చిన మొదటి నెలలో ఒక్కొక్కరికీ రూ.7 వేల చొప్పున అందజేశాం. ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి పెన్షన్ పంపిణీ చేశామన్నారు దేశంలోనే ఇదో తిరుగులేని సంక్షేమ చరిత్ర అని అన్నారు. నిరుద్యోగ యువతకు అండగా ఉంటూ 16,437 పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ ప్రకటించడం జరిగిందన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,674.47 కోట్లు చెల్లించి అన్నదాతను ఆదుకున్నామన్నారు. పేదలకు పూటకు రూ.5కే ఆకలి తీర్చే 175 అన్నక్యాంటీన్లను పునఃప్రారంభించడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉపాధి హామీ పథకం కింద పనులు జరుగుచున్నవని, పంచాయతీలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పంచాయతీలను నిర్వీరం చేయడం జరిగిందని, ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కేంద్ర ప్రభుత్వం నుండి పంచాయతీలకు మంజూరైన నిధులను పంచాయతీలకే విడుదల చేసిందని మంత్రి తెలిపారు. రానున్న రోజుల్లో నియోజక వర్గ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ను సరఫరా చేయుటకు అవసరమైన సబ్ స్టేషన్లు, ట్రాన్స్ఫార్మర్లు ను ప్రాధాన్యతా క్రమంలో మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. శాసనసభ్యులు డా ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్డీయే అధికారంలోకి వచ్చి వంద రోజులవుతున్న సందర్భంగా ఈ నెల 20 నుంచి ఇది మంచి ప్రభుత్వం నినాదంతో మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజల్ని కలసి వారి సమస్యలను తెలుసుకోవడం జరుగుచున్నదన్నారు. 3 వేల రూపాయలు పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి అందించామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. విజయవాడ నగరం వరదల్లో విలవిల్లాడుతున్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పది రోజుల పాటు బస్సులోనే ఉంటూ, నిద్రాహారాలు మాని వరద బాధితులకు అండగా నిలిచారన్నారు. విజయవాడ వరద బాధితులకు అండగా నిలబడటంలో ముఖ్యమంత్రి శ్రమ రాష్ట్రం లోపలా, బయటా అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందిందని తెలిపారు. ఈ నియోజకవర్గం వెనుకబడిన నియోజకవర్గం అని, ఈ ప్రాంతం అభివృద్ధి కి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు రోడ్లు, సాగునీరు, తాగు నీరు అడుగుచున్నారని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ రోజు 5 కోట్ల రూపాయలతో పామూరులో అంతర్గత సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, రానున్న రోజుల్లో పామూరులో మరో 5 కోట్ల రూపాయలతో సైడు డ్రైన్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. వెలిగండ్ల మండలం నాగిరెడ్డి పల్లిలో ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని, వెలిగండ్ల మండల కేంద్రంలో రోడ్లకు శంకుస్థాపన, సచివాలయం భవనాన్ని, ఆర్బికే భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జాన్ ఇర్విన్, ఎంపిటిసి సభ్యులు బొల్లా నరసింహారావు చౌదరి, మండల పార్టీ అధ్యక్షులు అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర ఏ 2047 మిషన్‌లో భాగస్వాములు కండి

జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర ఏ2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సంబంధించి ప్రజలతో పాటు వివిధ భాగస్వామ్య పక్షాల నుంచి సూచనలు, సలహాలు, స్పందనను తీసుకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అక్టోబర్ 5వ తేదీ వరకు ప్రజలు తమ ఫీడ్‌బ్యాక్‌ను అందించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తమ అభిప్రాయాలు పంచుకోవాలని కోరారు. అధిక విలువ కలిగిన వ్యవసాయ, ఆహార శుద్ధి పవర్ హౌస్‌గా మార్చడం, స్థిరమైన వృద్ధితో కూడిన ఆర్థిక వ్యవస్థ, సుస్థిర ప్రభుత్వం-డిజిటల్ సూపరిపాలన, వాతావరణ ప్రాధాన్యతగా అభివృద్ధి విధానం, సాంకేతికతతో కూడిన అందుబాటులో వైద్యం, నైపుణ్యం పెంపుదల తదితర అంశాలు ప్రాధాన్యతగా దార్శనిక పత్రం రూపొందుతోందని కలెక్టర్ వివరించారు.

# రెడ్ క్రాస్ ఉత్తమ సేవలు అందిస్తోంది

## జిల్లా అధికారులు జీవితకాల సభ్యులుగా చేరండి

## జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా పిలుపు



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 23)**

ప్రకాశం భవన్ లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమ ముగింపు సమయంలో జిల్లా కలెక్టర్ అక్కడ హాజరైన జిల్లా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా రెడ్ క్రాస్ వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ చక్కని సేవలు అందిస్తోందని ముఖ్యంగా జిల్లా లో రక్త కొరత తీర్చేందుకు అంతర్జాతీయ స్థాయి బ్లడ్ బ్యాంకు నడుపుతున్నారని , స్వచ్ఛంద రక్త దాన శిబిరాల్లో యువకులవద్దనుండి సేకరించిన నాణ్యమైన రక్తాన్ని సరఫరా చేస్తున్నారని తెలిపారు. ఇటీవల కలెక్టర్ రెడ్ క్రాస్ అధ్యక్షహోదాలో రెడ్ క్రాస్ ప్రాంగణాన్ని బ్లడ్ బ్యాంకు ను సందర్శించారు. జిల్లా అధికారులందరు రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వాన్ని తీసుకొని వారి శాఖలోని వారందరిని అలాగే వారి పరిధి లోని వారిని సభ్యులుగా చేర్చి రెడ్ క్రాస్ సేవలను విస్తృతపరచాలని కోరారు. రెడ్ క్రాస్ జీవితకాల సభ్యత్వం కేవలం పదకొండు వందలు మాత్రమేనని తెలిపారు. కలెక్టర్ ఈ ప్రకటన సమయంలో రెడ్ క్రాస్ చైర్మన్ ప్రకాష్ బాబు రెడ్ క్రాస్ కార్యదర్శి స్టైప్ సిఈఓ లోకేశ్వరరావు రెడ్ క్రాస్ ఏఓ సుధాకర్ వేదికపై ఉన్నారు.

## చెన్నకేశవ ఆలయం హుండీ ఆదాయం రూ.10 లక్షలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 23)
మార్కాపురంలో వెలసిన శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సంవత్సరం ఒక నెల కాలంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని హుండీలో వేసిన కానుకలు లెక్కించగా.. రూ.10,08,795 ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తుల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యే జంకెను పరామర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 23)
హైదరాబాదులోని అపోలో హాస్పిటల్లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న మార్కాపురం మాజీ ఎమ్మెల్యే వైసీపీ ప్రకాశం జిల్లా మాజీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డిని యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, కనిగిరి వైసీపీ ఇంచార్జ్ దద్దాల నారాయణ సోమవారం అపోలో హాస్పిటల్‌కి చేరుకొని పరామర్శించారు. పరి ఆరోగ్య స్థితిగతులు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## రక్తహీనత లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలి

### మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి





(షణ్ముఖ వెలుగు, మాచర్ల, సెప్టెంబర్ 23)
రక్తహీనత లేని సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి కోరారు. సోమవారం రెంటచింతల మండల పరిధిలోని పసర్లపాడు గ్రామంలో పోషక మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక సీమంతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని సత్కరించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యకరమైన చిన్నారులకు జీవితాలు ఇవ్వాలని ఆయన ఆకాంక్షించారు. అంగన్వాడి కేంద్రాల్లో ఇస్తున్న పోషక విలువల కలిగిన కిట్ లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి సర్వే నిర్వహించి ప్రజలకు అవసరమైన మందులు అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు అంగన్‌వాడీ సూపర్వైజర్ నాగమణి, అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్త్ వర్కర్లు పాల్గొన్నారు.

## పేదలకు ఉచితంగా బ్రేక్ ఫాస్ట్ పంపిణీ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)
దళిత సంఘాల ఐక్య వేదిక, అంబేడ్కర్ ఆశయ సమాజ్, మాల సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఒంగోలు నగరంలోని పేదలకు ఉచితంగా బ్రేక్ ఫాస్ట్ పంపిణీ చేసిన ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావు,అంబెడ్కర్ ఆశయ సమాజ్ జాతీయ అధ్యక్షులు దండేల కృష్ణ, మాల సంఘాల జేఏసీ జిల్లా నాయకులు సీనియర్ పాత్రికేయులు ఆంచిపోగు. వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరి విరమించుకోవాలి

## విశాఖ ఉక్కు రక్షణకు, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

### ఒంగోలు కలెక్టరేట్ వద్ద కార్మిక సంఘాల ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)
కేంద్ర ప్రభుత్వ వైఖరి విరమించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తీసుకురావాలి కలెక్టరేట్ ధర్నాలో నాయకుల పిలుపు. విశాఖ ఉక్కు రక్షణకు, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ఏ ఐ టియు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు,సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు అధ్యక్షత వంచి నడిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ కే యం జిల్లా కన్వీనర్ చుండూరు రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వైఖరి విరమించు కోవాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలని రంగారావు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటుపరం చేయాలని నష్టాల్లోకి తీసుకురావాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ కేంద్ర కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు వామపక్షాలు, దాదాపు నాలుగేళ్ల నుంచి పోరాటం కొనసాగించిన ఫలితంగానే ప్రైవేటీకరణ చేయలేకపోవడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి సెయిల్ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ విశాఖ ఉక్కుకి 15 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 500 కోట్లు విడుదల చేసినప్పటికీ ఈ 500 కోట్లు మళ్లీ జీఎస్టీ రూపంలో కేంద్ర ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది. విశాఖ ఉక్కుని క్రమేడా మూసివేయలే పేరుతో ఉద్యోగుల్ని బదిలీ చేయడం ,కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు లేకుండా చేయటం, రా మెటీరియల్ రాకుండా చేయడం, ముడి పదార్థాలు అందించకుండా చేయడం ఇలాంటి విధానాలతోటి కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుం దన్నారు. ఈ విధానాలు తిప్పి కొట్టడానికే గత నాలుగు సంవత్సరాల నుంచి కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విరోచితమైన పోరాటం విశాఖ పట్టణంలో రాష్ట్రవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా జరుగుతుంది. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి ప్రత్యక్షంగా పనిచేస్తున్నటువంటి పరోక్షంగా పనిచేస్తున్నటువంటి ఉద్యోగుల కార్మికుల భవిష్యత్తు విశాఖ ఉక్కు మీద ఆధారపడి ఉంది. అందువల్ల ముడి పదార్థాలు సప్లై చేయటం ఉద్యోగులని రిక్రూట్మెంట్ చేయడం మూడు పర్నేసులు ప్రారంభించి ప్రారంభించడం ఇలాంటి విధానాల అమలు చేయడం వల్ల విశాఖ ఉక్కును కాపాడుకోవడానికి అవకాశం ఉంది .రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని విశాఖ ఉక్కుని రక్షించుకోవడానికి కేంద్రం మీద ఒత్తిడి తీసుకురావాలని చెప్పి శ్రీనివాసులు డిమాండ్ చేయడం జరిగింది. ఇంకా ఈ ధర్నాలో అనేక కార్మిక సంఘ నాయకులు రైతు సంఘ నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించడం జరిగింది. రైతు సంగం జిల్లా అధ్యక్షులు జయంతి బాబు, సుబ్బారావు,సిపిఎం నాయకులు చీకటి శ్రీనివాసరావు, కంకణాల ఆంజనేయులు ,కంకణాల రమాదేవి, సిఐటియు. తంగిరాల మహేష్ ,దామా శ్రీనివాసులుఏఐటీయూసీ సర్దార్ సలార్,శ్రీరాం శ్రీనివాసులు, రెడ్ స్టార్ నాయకులు భీమవరపు సుబ్బారావు , టంగుటూరు రాము,బసవన్నయ్య, రాంబాబు, తంబి శ్రీనివాసులు, కౌలు రైతు నాయకులు వేసుపోగు బాలకోటయ్య, కెవిపియస్ నాయకులు వేసుపోగు మోజస్ ,ఏఐయఫ్‌టియు న్యూ నాయకులు యం.యస్.సాయి తదితరులు పాల్గొన్నారు.

# పది సెంట్ల స్థలం కబ్జా చేశారు

## కలెక్టరేట్ వద్ద కుటుంబంతో కలిసి ధర్నా




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)
పామూరు మండల కేంద్రంలో ఈ నెల 23వ తేదీ మార్క్స్ స్కూల్ ప్రక్కన సర్వే నెం.205/4,206/4 లో గల తెనాలి అన్నమ్మ 10 సెంట్ల స్థలము కబ్జా చేశారని టీ.జయప్రద సోమవారం కలెక్టరేట్ వద్ద కుటుంబంతో కలిసి ధర్నా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కబ్జా చేయడానికి రెవెన్యూ అధికారులు అందరూ సహకరించారు. గతంలో ఉన్న ఎమ్మార్వో షాకీర్ భాష ప్రస్తుత ఆర్ఐ, వీఆర్వో , ఆర్డీవో ఉండటం జరిగింది. అన్నమ్మ బతికి ఉన్నప్పుడు తెలుగు బాప్టిస్టు చర్చి వారికి రాసి ఇచ్చినారని ఒక కాగితం పుట్టించుకొని ఆ ఆధారం ద్వారా పంచాయితీలో చర్చి యొక్క నిర్మాణము చేసుకోవచ్చని వారి వద్ద అనుమతి తీసుకొని గతంలో చర్చి కట్టాలని ప్రయత్నం చేసినారు, కాని అక్కడ నివాసం ఉండేవారు ఆ ప్రదేశ్యములో చర్చీ లేదని అది అన్నమ్మ స్థలమని గతములో చర్చి నిర్మాణము ఆపివేసినారు. ప్రస్తుతం ఇప్పుడు ఆ స్థలము సెయింటు మార్క్స్ స్కూలు వారికి అమ్మాలని చూస్తున్నారు. గతములో అన్నమ్మ కుమారుడు 2015వ సం,, లో ఈ స్థలము మాది అని చర్చీవారి వద్దకు వెళ్ళినప్పుడు వారు అన్నమ్మ కుమారుడు బాబురావు ఆ స్థలమునకు సంబంధించిన కాగితాలు చూపించినారు. అప్పుడు బాప్టిస్టు చర్చి వారు ఆయన వద్ద ఉన్న ఆధారాలను లాక్కొని కొట్టి పంపించారు. ఆయన ఆ దిగులుతో చనిపోయినారు, ప్రస్తుతం ఈ స్థలము సెయింటు మార్క్స్ స్కూలు వారు వాడుకుంటున్నారు. ఈ స్థలము కబ్జాకు గురైందని గతంలో జిల్లా కలెక్టర్‌కి విచారణ చేపట్టారు. ఈ ఫిర్యాదు ఇవ్వగా పామూరు మండల తహాశీల్దారు విచారణను తహసీల్దార్ రాతపూర్వకంగా వీడియో రూపంలో కూడా విచారణ చేయడం జరిగింది. తహసీల్దార్ విచారణ చేసినది పక్కనపెట్టి స్కూల్ ప్రిన్సిపాల్ జయకుమార్‌లో కాలువ రోడ్డు గరిదగ్గర డబ్బులు తీసుకొని రిపోర్ట్ తప్పుగా ఇచ్చినారు రెవిన్యూ రికార్డ్స్ అని ఉంటే మరి పంచాయతీ వారు చర్చి కట్టుకువడానికి అదే సర్వే నెంబర్ లో పర్మిషన్ ఎలా ఇచ్చారని తెనాలి అన్నమ్మ కోడలు జయ ప్రద, మనవరాలు జ్యోతిర్మయి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

# స్త్రీ- పురుష సమానత్వం కోసం కృషి చేయాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)
లింగ, సమానత్వం మానవ హక్కు, మహిళలు తమ భయాన్ని వీడి గౌరవంగా, స్వేచ్ఛగా జీవించేందుకు అర్హులు, లింగ సమానత్వాన్ని పెంచి, పేదరికం తగ్గించేందుకు సాధికారత పొందిన మహిళలు దోహదపడటానికి కాకుండా తదుపరి తరానికి అవకాశాలను మెరుగు పరచుకోవాలని డి.బి.ఆర్. సి రాష్ట్ర ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ ఎం. హేమలత అన్నారు.దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఒంగోలులోని సినార్డ్ కార్యాలయం నందు స్త్రీ- పురుష సమానత్వం పై అవగాహన సదస్సుకు డి.బి.ఆర్.సి రీజినల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడారు. సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ ఎన్. జ్యోతి సుప్రియ మాట్లాడుతూ పలు రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన మహిళలకు సైతం సమానత్వం దక్కడం లేదు. అందులో భాగంగా స్త్రీ -పురుష సమానత్వం అంటే సమానమైన అవకాశం సమానమైన మర్యాద, సమానమైన గౌరవం, ఒకే విధమైన పని అన్నప్పుడు బాహ్య జీవితంలో స్త్రీకి అనేక ప్రతికూలతలు కల్పిస్తున్నారు. కానీ జీవిత రంగంలో పురుషుడితో కూడా ప్రతికూలత ఏర్పడతాయని ఆమె అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ జిల్లా చైర్ పర్సన్ వేము రామాంజనేయులు మాట్లాడుతూ స్త్రీ, పురుషుడు తేడా లేకుండా ఆడ, మగ పిల్లలకు సమానంగా చూడటంలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని, ఆడ,మగ ఇద్దరిని సమానమైన అవకాశాలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో స్త్రీ పురుషులు తేడా లేకుండా సమానమైన దృక్పథంతో చూడాలని ఆయన తెలియజేశారు. డిబిఆర్‌సీ రాష్ట్ర ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వి. ఎస్.వి భాస్కర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి కొన్ని శతాబ్దాలు గడిచిన ఇప్పటికీ స్త్రీల పట్ల అవమానాలు,హత్య,దోపిడీలు జరుగుతున్నాయి. వీటిని ఆపుటకు ప్రభుత్వం అనేక రక్షణ చట్టాలు చేస్తున్నందున మహిళలు ఈ చట్టాలపై పూర్తి అవగాహన చేసుకుని వాటి యొక్క హక్కులు అవకాశాలు, సమాజంలో గౌరవంగా జీవించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ఏలియా,జయరాజ్, రవిచంద్ర, డి. బి.ఆర్ సి ఒంగోలు సిటీ, దర్శి ఏరియా కోఆర్డినేటర్లు గుంటూరు నాగమణి, గుత్తి కోటేశ్వరరావు జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన స్త్రీ, పురుషులు పాల్గొన్నారు.

## పంచాయతీల్లో అభివృద్ధి పరుగులు పెడుతుంది

### కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 23)
కందుకూరు మండలం మెపాడు గ్రామంలో, ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ఇళ్లకువెళ్లి, ఈ వంద రోజుల్లో సాధించిన ప్రగతిని వివరించడంతోపాటు ప్రజావేదికలో పాల్గొని ప్రజల నుంచి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అర్జీలు స్వీకరించారు. నిండు మనసుతో కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన పింఛన్ పెంపుదల, మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, ఒకటవ తేదీన జీతాలు లాంటి ఎన్నో హామీలను ఈ వంద రోజుల్లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది. చంద్రబాబు గారు పట్టుదలతో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టారు. అభివృద్ధికి రెక్కలు వచ్చాయి. పంచాయతీల్లో ఇకనుంచి అభివృద్ధి పరుగులు పెడుతుందని ఇంటూరి అన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేల వరకు బాధ్యత లేకుండా ప్రవర్తించారు. ఈ ప్రభుత్వంలో ప్రజలకు మేము జవాబుదారీగా ఉండదలుచుకున్నాం. అధికారులు బాధ్యతగా, మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలి. ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. నియోజకవర్గంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 15 కోట్లతో ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిధులు విడుదలవుతాయి. రైతులందరూ ఈ క్రాప్ చేయించుకోవాలి. కౌలు రైతులందరూ సర్టిఫికెట్లు తీసుకుంటే, ప్రకృతి వైపరీత్యాల పల్ల పంట నష్టపోయినప్పుడు తప్పక సాయం అందుకోవచ్చు.ఆర్డీఎస్ఎస్ స్కీం ద్వారా గ్రామాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు మార్చుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నాగేశ్వరరావు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే సాయాన్ని 1.8 నుంచి 4.3 లక్షలకు పెంచడం జరిగింది. తాగునీటి పథకాలన్నీ పనిచేసేలా చర్యలు తీసుకుని, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. డ్వాక్రా సంఘాలకు 3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తుండగా, ఇప్పుడు ఆ మొత్తాన్ని పది లక్షలకు పెంచడం జరిగింది. రెవెన్యూ సమస్యలపై త్వరలో జరగబోయే గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను ఎమ్మెల్యే నాగేశ్వరరావు కోరారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. గర్భిణీలకు సీమంతాలు చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో వెంకటేశ్వర్రావు, తహసిల్దార్ ఇక్బాల్, సర్పంచ్ పరిమళపాల్, నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి, గ్రామ టిడిపి అధ్యక్షుడు తోకల వెంకటేశ్వర్లు, మండల తెలుగు యువత అధ్యక్షుడు రావుల రవి, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు తన్నీరు ఏడుకొండలు, మాజీ ఎంపీటీసీ తన్నీరు శ్రీను, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, గ్రామ టిడిపి నాయకులు బొడపాటి నరసింహం, తోకల సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## అండర్ 14, అండర్ 17 విభాగాల్లో వాసవి విద్యానికేతన్ విద్యార్థుల ప్రతిభ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, సెప్టెంబర్ 23)
ఈ నెల 19, 20 వ తేదీలలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలు గజ్జలకొండలో జరిగాయి. ఎస్‌జీఎఫ్‌ఐలలోని అండర్ 14, అండర్ 17 విభాగాలలో స్థానిక వాసవి విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ కనబరచి, మండల స్థాయి సెలెక్షన్స్ లో ఎంపికయ్యారు. రేపు జరగబోయే డివిజన్ సాయిలో కూడా ప్రతిభ కనబరచి సెలెక్ట్ అవ్వాలని పాఠశాల డైరెక్టర్ డి.ప్రిన్సిపల్ కే.రంగయ్య అభినందించి సత్కరించారు. ప్రతిభ కనబరిచిన అండర్-17 స్థాయి వారు శశాంక్. దివ్య.వర్షిత , అండర్-14 స్వాయి విద్యార్థులు. కరిష్మా, హర్షిని సాయి, హేమలతలను పాఠశాల ఏడి. రంజిత్ కుమార్. వీరిని ప్రోత్సహించిన పీఈటీఆర్ ఆంజనేయులు ,లాజర్ లను ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ప్రోత్సహించారు.

# అభివృద్ధికి మారు పేరు కందుల





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 23)

పొదిలి నగర పంచాయతీ పరిధిలోని కంబాలపాడులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఆవులూరి నాయుడు, కల్లూరి రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటిన సందర్భంగా మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం, నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకొని పోతుందన్నారు. పేద ప్రజలకు 4000 వేల రూపాయల వరకు పెన్షన్ పెంపు, పేద ప్రజల ఆకలి తీర్చడానికి 100 అన్నా క్యాంటీన్‌లో ఏర్పాటు, రాజధానికి అమరావతికి నిర్మాణానికి 15 వేల కోట్ల రూపాయలు, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 12,500 కోట్ల రూపాయలు, స్థానిక సంస్థల అభివృద్ధికి 1452 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. మార్కాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సారథ్యంలో ప్రగతి పథంలో దూసుకొని వెళుతుందని, అభివృద్ధి అంటేనే కందులకు మారుపేరన్నారు. ఇటీవల మార్కాపురం, పొదిలి ఆర్టీసీ డిపోలకు నూతన సూపర్ లగ్జరీ బస్సులు తెప్పించారని, అతిత్వరలో మార్కాపురం నూతన జిల్లా ఏర్పాటుకు కార్యరూపం దాల్చనున్నట్లు, త్వరలో పొదిలి పట్టణానికి 2.5 కోట్ల రూపాయలతో ఫైర్ స్టేషన్ ఏర్పాటు, 120 కోట్ల రూపాయలతో ప్రతి ఇంటి - ఇంటికి నీటి కొళాయిలు ఏర్పాటు, పొదిలి పట్టణంలో ప్రతి రోడ్డు సిసి రోడ్డుగా మార్పు, ట్రాఫిక్ సమస్యకు, ప్రధాన రహదారికి ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటుకు మన శాసనసభ్యులు "కందుల" నూతన ప్రణాళికలు రూపొందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంబాలపాడు సచివాలయ అసిస్టెంట్ భారతి, సచివాలయ కానిస్టేబుల్ ఎలిజిబెత్, యజమాని చెన్నకేశవులు, చలగల రామయ్య, కల్లూరి విజయభాస్కర్ రెడ్డి, కామునూరు ప్రసాదు, గాలి ముట్టి చిట్టిబాబు, గుడిపాటి దాస్, జిలకర ఫిలోమెన్ తదితరులతో కలిసి ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్ అంతికించి రాష్ట్ర ప్రభుత్వము, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు.

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది

## ఏ వో వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, సెప్టెంబర్ 23)

రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుసరించి వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ప్రతి మంగళ, బుధవారాలలో రోజుకు రెండు గ్రామాల చొప్పున పొలం బడి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని మద్రిపూడి మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. పొలం బడి పిలుస్తుంది కార్యక్రమంలో మంగళ, బుధవారాలలో ఉదయం 8:30 గం నుండి సాయంత్రం 5:30 గంటలవరకు వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ద్వారా నిర్వహించబడుతుందని రోజుకు రెండు గ్రామాల చొప్పున వారంలో నాలుగు గ్రామాలలో రైతులకు అవగాహన చేయటం జరుగుతుందన్నారు. నెలకి నాలుగు వారాల్లో వారానికి రొండు రోజుల చొప్పున 8 రోజుల పాటు, డిసెంబర్ 31 వ తేది వరకు నిర్వహించబడతాయన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలైనటు వంటి ఉద్యానవన శాఖ, పశు సంవర్తక శాఖ, మార్కెటింగ్ శాఖ, బ్యాంకింగ్ శాఖ, విద్యుత్ శాఖ ,మత్స్య శాఖ అధికారులు ముందుస్తూ సమాచారం మేరకు షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాలలో క్షేత్రస్థాయిలో ఉండే పంట పొలాలను రైతు సమక్షంలో పరిశీలించి అదే గ్రామంలో రైతులకు గ్రామ సభ నిర్వహించుకుని పంటలపై వ్యాపించే చీడపీడల సంబంధించిన నివారణ చర్యలపై రైతులకు అవగాహన చేసి, లాభసాటి వ్యవసాయం చేయడం జరుగుతుందన్నారు. భూసార పరీక్ష పత్రాలను రైతులు అందజేసి, వ్యవసాయ అనుబంధ శాఖ అధికారుల ద్వారా వారి శాఖలో అమలవుతున్న పథకాలు గురించి ప్రస్తుతం జరుగుతున్న కార్యక్రమాల గురించి వివరిస్తారని తెలిపారు. సభలో రైతులకు ఏమైనా సమస్యలు గానీ సందేహాలు గానీ ఉన్న ఎడల సంబంధిత అధికారులతో చర్చించుకొని అక్కడికక్కడ తక్షణ పరిష్కారం చేయబడు దిశగా నిర్ణయాలు ఉంటాయన్నారు. రైతులు సాగు ఖర్చులు తగ్గించుకొని, నాణ్యమైన అధిక దిగుబడి సాధించి నికర ఆదాయం పెంచడమే పొలం పిలుస్తుంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. మంగళవారం ఉదయం మద్రిపూడి గ్రామంలో మరియు మధ్యాహ్నం రేగలగడ్డ గ్రామాల నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ వెంకటేష్ తెలిపారు. అలాగే మండలంలోని రైతులందరూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న పొలం పిలుస్తున్న కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా విజయవంతం చేయాలనీ కోరారు.

# ఎమ్మార్వో పర్మిషన్ ఇచ్చినా ఎస్ఐకి వచ్చిన అభ్యంతరం ఏమిటి?

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

చేజర్ల మండలం మడవల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 10 27/3 నుంచి వేరే పొలంలోకి గ్రావెల్ తోలుకునేందుకు ఎమ్మార్వో పర్మిషన్ ఇచ్చిన దానికి స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అభ్యంతరం చెప్పడంలో అర్థం లేదని, ఎవరో కొంతమంది అడ్డంకులు చెప్పినంత మాత్రాన ఎస్సై అడ్డు తగలడంతో తాము నిరాశకు గురవుతున్నామని వారు వాపోయాడు. ఈ విషయంలో మండల రెవెన్యూ అధికారికి పూర్తి అధికారం ఉన్నప్పటికీ ఎస్సై జోక్యం చేసుకోవడంతో పలువురు స్థానికులు అతనికి ఏం సంబంధం అని ప్రశ్నిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా మండల రెవెన్యూ అధికారి మండల మ్యాచ్ స్టేట్ అయినా పూర్తి అధికారంలో ఉన్న ఎమ్మార్వో ఇచ్చిన ఆదేశాలను ఎస్సై పాటించాలని వారు కోరారు.

# పొదిలి 5,6 వార్డుల్లో ఇది మంచి ప్రభుత్వం







(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 23)

ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పొదిలి ఐదు, ఆరు వార్డుల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గురించి ఇంటింటికి వివరిస్తూ ప్రభుత్వం అందించిన స్టిక్కర్లను ఇంటి యజమానుల అనుమతితో వారి ఇండ్లకు అతికించి గడిచిన వంద రోజుల్లో ప్రభుత్వం చేసిన మంచి పనులను అభివృద్ధి పనులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కాలేషా, జమీర్, షేక్ యాసిన్, మదర్ వలి, షేక్ మొహమ్మద్, షేక్ గౌస్ బాషా, షేక్ జిలాని, షేక్ షాహిద్, సచివాలయ సిబ్బంది కలిసి విజయవంతం చేశారు.

# డిఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన కంభం టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 23)

మార్కాపురం డిఎస్పీ యు నాగరాజును కంభం మండల టిడిపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో ఆంజనేయులు, ఒంగోలు టిడిపి ముస్లిం మైనారిటీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ సయ్యద్. అనీస్ అహ్మద్ ( అన్ను ), ముస్లిం మైనారిటీనియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి కరీముల్లా (రాయల్), సయ్యద్. రఫీ (ఎన్నారై), టిడిపి మెంబర్ దీనావలి,, ముస్లిం మైనారిటీ నాయకులు మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో చందనకు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 23)

బదిలీపై గుంటూరు జిల్లా మేడికొండూరు ఎంపీడీవోగా వెళుతున్న మార్కాపురం ఎంపీడీవో కుమారి తోట చందనకి వారి సిబ్బంది అభినందనలు తెలిపారు.

# మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్రను ఘనంగా సన్మానించిన ఆకుపాటి మిత్రబృందం

(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 23)

పామూరు మండలంకు 5 కోట్ల రూపాయల సిమెంట్ రోడ్ల నిర్మాణం ప్రారంభోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం పామూరు మేజర్ పంచాయతీ పరిధిలోనీ 50లక్షలు రూపాయలు సిమెంట్ రోడ్స్‌కు కేటాయించి నందున రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ , కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆకుపాటి వెంకటేష్ గాడి మహేంద్ర , నిరుకట్టు రసూల్ , ఆవుల నారాయణ , ఇండ్ల నరసింహ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# "మానవత్వాన్ని చాటుకున్న మెప్మా రిసోర్స్ పర్సన్స్"




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 23)

ఇటీవల మెప్మా ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని 28వ డివిజన్ లాయరపేట శ్రీ సాయి మణికంఠ మహిళా సమాఖ్య కు రిసోర్స్ పర్సన్‌గా పని చేయుచున్న పులిచర్ల. శాంతి(34) గుండెకు సంబంధిచిన అనారోగ్య సమస్యతో స్థానిక కిమ్స్ హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకొని 4రోజులు అనంతరం బ్రెయిన్ స్ట్రోక్‌తో తేది 30 జూలై 2024న అకాల మరణం పొందారు. చాలా పేద కుటుంబానికి చెందిన శాంతికి ఇద్దరు పిల్లలు. కుటుంబ పరిస్థితి గురించి తెలిసిన ప్రాజెక్ట్ డైరెక్టర్ తేళ్ల రవికుమార్ తన వంతుగా 5వేలు సహాయం ప్రకటించారు. వెంటనే సీఎంఎం కొండయ్య, సీఓ లు, రిసోర్స్ పర్సన్స్ అందరు ఎవరికీ తోచినంత వారు 5వందలు, వెయ్యి, 2వేలు ప్రకటించారు. అలా అందరు మానవత్వాన్ని చాటుకొనగా 2లక్షలు వసూలయ్యాయి. అట్టి నగదును పిల్లలు 1) పులిచర్ల కార్తికేయ 11ఏండ్లు 6వ తరగతి 2) పులిచర్ల. లేఖన 10ఏండ్లు 5వ తరగతి అమ్మమ్మ, తాతయ్యల సమరక్షణలో చదువుకుంటున్నారు. వారి ఇరువురికి చెరో లక్ష రూపాయలు 10 సంవత్సరాల కాలానికి అమ్మమ్మ నామినీగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోర్ట్ స్ట్రీట్ బ్రాంచ్ నందు వారి సహాయం కూడా కలిపి ఫిక్సడ్ డిపాజిట్ చేసి, 2లక్షలు విలువైన బాండ్లను సోమవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, డిఆర్వో ఆర్. శ్రీలత ద్వారా చిన్నారులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించారు. బాగా చదువుకోవాలని అకాక్షించారు. సాయం చేసిన మెప్మా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ తేళ్ళ. రవికుమార్, సీఎంఎం కొండయ్య, సీఓలు, రవీంద్ర, సుబ్బారావు, మరియమ్మ, రమణమ్మ, రాజేశ్వరి, రూపాలక్ష్మి, రత్న కుమారి, మైమున్నిసా, మాధవి, సుజారాణి , పలువురు ఆర్పీలు పాల్గొన్నారు.

# అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)

ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" అర్జీలను పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలిసి ప్రజల నుంచి ఆమె అర్జీలు స్వీకరించారు. ఇందులో మొత్తం 346 అర్జీలు వచ్చాయి. వీటి పరిష్కారానికి అత్యధిక ప్రాధ్యాన్యం ఇవ్వాలని కలెక్టరు స్పష్టం చేశారు. అర్జీ దారులతో మాట్లాడుతున్న ఫొటోలతోపాటు పరిష్కరించిన ఎండార్మెంట్‌ను కూడా సైట్లో అప్లోడ్ చేయాలని ఆమె చెప్పారు. ఆర్థిక అంశాలతో ముడిపడిన సమస్యలైతే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. స్థానికంగా పరిష్కారమయ్యే సమస్యలను మాత్రం స్థానికంగానే పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీలు పరిష్కరిస్తున్న తీరును ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నందున విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే అర్జీదారులకు వివరించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ ఆర్.శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఝాన్సీలక్ష్మి, లోకేశ్వరరావు, వరకుమార్, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ప్రతి సోమవారం సమీక్ష :** మీకోసం అర్జీలతోపాటు పెండింగ్ కోర్టు కేసుల పరిష్కారంపైనా సాయంత్రం ప్రకాశం భవనం నుంచి మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కోర్టు కేసులకు సంబంధించి ధిక్కార నోటీసులు రాకుండా ముందుగానే అవసరమైన వకాలర్, కౌంటర్ రివ్యూ, రిట్ పిటిషన్లను సకాలంలో దాఖలుచేయాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఇక నుంచి ప్రతి సోమవారం మధ్యాహ్నం మండల స్థాయి అధికారులతో మీకోసం అర్జీలు పరిష్కరిస్తున్న తీరు. పెండింగ్ కోర్టు కేసులపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తానని కలెక్టర్ ప్రకటించారు. పత్రికలలో ప్రచురితమైన వివిధ ప్రజా సమస్యలను కూడా సత్వరమే పరిష్కరించి సంబంధిత రిపోర్టులను కూడా కలెక్టరేట్ కు పంపాలని ఆమె స్పష్టం చేశారు.

**వంద శాతం పూర్తికావాలి:** ఇది నుంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 26తో ఈ కార్యక్రమం ముగియనున్నందున ప్రతి ఇల్లు కవర్ కావాలని ఆమె స్పష్టం చేశారు. అదేవిధంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలోనూ ఉద్యోగులు, ప్రజలందరూ పాల్గొనేలా చూడాలని, అన్ని శాఖలూ ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. క్యూఆర్ కోడ్ ద్వారా లాగిన్ అయి అభిప్రాయాలను పంచుకుంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంతకంతో కూడిన ప్రశంసాపత్రం డౌన్లోడ్ చేసుకోవచ్చనే విషయంపై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, సి.పి.ఓ. డి.వెంకటేశ్వర్లు, కోర్టు కేసుల నోడల్ ఆఫీసర్ లోకేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు లారీ ఓనర్స్ అసోసియేషన్ రూ.1,01,116 విరాళం

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరికి అందజేత





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 23)

కందుకూరు పట్టణంలోని, ది స్కందపురి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల కోసం లక్షా వెయ్యి నూట పదహారు రూపాయల విరాళాన్ని అందించారు. లారీ యజమానుల ఆహ్వానం మేరకు, ఆదివారం రాత్రి అసోసియేషన్ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ఆత్మీయ స్వాగతం లభించింది. ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించిన అనంతరం, విరాళాన్ని ఆయనకు అందజేశారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ వరద బాధితుల కోసం ఎంతోమంది ఉదారంగా వస్తువులు, నగదు రూపేణా విరాళాలు అందించి పెద్దమనసు చాటుకున్నారని అన్నారు. వరద తగ్గుముఖం పట్టి సాధారణ పరిస్థితిలు నెలకొనేంతవరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, మంత్రులు, ఎమ్మెల్యేలు అక్కడే ఉండి సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ సందర్భంగా విరాళాలు అందజేసిన అసోసియేషన్ ప్రతినిధులను ఎమ్మెల్యే గారు అభినందించారు. కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గుండవరపు పెదశేషయ్య, ప్రెసిడెంట్ కంచర్ల మాధవరావు, సెక్రటరీ మందలపు గోపి, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు స్వాగతం పలికి సన్మానించిన బైరెడ్డి



(షణ్ముఖ వెలుగు, పామూరు, సెప్టెంబర్ 23)

కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో ఐదు కోట్ల రూపాయల నిధులతో సీసీ రోడ్ల శిలాఫలకం ఆవిష్కరణకు విచ్చేసిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ను పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, పోక నాయుడు బాబు, ఉప్పలపాటి హరిబాబు, పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి దృశ్యాలతో సన్మానించారు.

## 26న నెల్లూరులో అవుట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సమావేశం

### ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

నెల్లూరు కలెక్టరేట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా స్థాయి సమావేశం ఈ నెల 26వ తేదీ గురువారం నెల్లూరులో జరగనుంది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్ రావు కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు . ముఖ్య నేతలు సమావేశానికి హాజరుకానున్నారు. సమావేశంలో చర్చించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ మహీధర్ బాబు, ఎస్.విజయ్ కుమార్ తెలిపారు. సమావేశం నెల్లూరులోని రైల్వే ఫీడర్స్ రోడ్డు నందు గల వెటర్నరీ పాలి క్లినిక్ సమావేశ మందిరంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని తెలుపుతూ సమావేశానికి జిల్లాలోని అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని మహీధర్ బాబు విజయకుమార్ పిలుపునిచ్చారు.

## 14వ డివిజన్‌లో ఇంటికి కరపత్రాలు పంపిణీ







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)

ఒంగోలు నగరంలోని 14వ డివిజన్‌లో తెలుగుదేశం-జనసేన-బిజెపి కూటమి ప్రభుత్వం పరిపాలన 100 రోజులు పూర్తి అయిన శుభ సందర్భంగా "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు కరపత్రాలు, స్టిక్కర్లు అందించి కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బండారు మదన్, మోహన్ రావు , మరియు డివిజన్ తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో దళితుడిపై దేశం మూకల దాడి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)

**ఎస్ఐ ముందే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన కుమార్**
**రిమ్స్ లో చికిత్స**
**చిత్తూరు చంద్రబాబు ముఠాతో పాటు స్థానిక టిడిపి నేతలపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి, నిందితుల్ని అరెస్టు చేయాలి**
**దళిత నేత నీలం నాగేంద్ర డిమాండ్**

చంద్రబాబు ప్రభుత్వంలో దళితులపై పోలీస్ స్టేషన్‌లోనే దాడులు జరుగుతున్నాయని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్లో హానికరమైన రసాయన పదార్థాన్ని తాగి ఆత్మహత్యకు ప్రయత్నించి, రిమ్స్ లో చికిత్స పొందుతున్న దళిత యువకుడు దామరకుంట కుమారును పరామర్శించేందుకు వచ్చిన నీలం నాగేంద్ర రిమ్స్ వద్ద మీడియాతో మాట్లాడారు. బాధితుడు దామరగుంట కుమారు స్వస్థలం చిత్తూరు జిల్లా ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట అన్నారు. 2019లో కూల్ డ్రింక్ షాప్ పెట్టుకునేందుకు కుమార్ తెలుగుదేశం పార్టీ నాయకులైన చిత్తూరు చంద్రబాబు, చిరిపిరెడ్డి, నరసింహారెడ్డి వద్ద 10 లక్షల రూపాయల అప్పు చేశారన్నారు. బాధితుడు ఐదు లక్షల రూపాయలు బాకీ చెల్లించాడని, మిగిలిన 5 లక్షల బాకీ అని త్వరగా జమ చేసుకునేందుకు, బాధితుడి పేరుతో చిత్తూరు చంద్రబాబు ముఠా చీట్లు వేయించి, ఆ సీట్లు పాడుకుందన్నారు. దీనికి తోడు బాధితుడి సొంత ఇంటిని మూడున్నర ఎకరా పొలాన్ని దౌర్జన్యంగా రాయించుకున్నారన్నారు. అయినా అప్పు తీరలేదని వేధిస్తుంటే కుమార్ కట్టుబట్టలతో ఒంగోలు వచ్చి క్యాటరింగ్ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడన్నారు. కుమార్ రాజుకి తెలుసుకున్న చిత్తూరు చంద్రబాబు ముఠా, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులైన ఉండపల్లి రాము తదితరులతో కలిసి వెంకటేశ్వర కాలనీలోని కుమార్ ఇంటిపై శనివారం రాత్రి దాడి చేశారన్నారు. ఈ ఘటనపై కుమార్ 100 కి ఫోన్ చేశారని, పోలీసులు వచ్చి కుమార్ ని చిత్తూరు చంద్రబాబు ముఠాని పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారన్నారు. ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు, తాలూకా సిఐ అజయ్ కుమార్ ఘటనను విచారించి, చిత్తూరులో తేల్చుకోవాలని ఇద్దరికీ చెప్పి పంపించి వేశారు. దీంతో ఆదివారం చిత్తూరు బయలుదేరిన కుమారుకు తాలూకా ఎస్సై ఫిరోజ్ ఫోన్ చేసి, స్టేషన్కు రావాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ కు వెళ్లిన దామరకుంట కుమారుపై చిత్తూరు చంద్రబాబు, ఎస్సై ఫిరోజ్ దాడి చేశారన్నారు. అవమానభారంతో కుమార్ ఎస్సై ముందే హానికరమైన రసాయన ద్రవాన్ని తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. దీంతో హుటాహుటిగా బాధితుడిని రిమ్స్ కు తరలించారు. పోలీస్ స్టేషన్లోనే దళిత యువకుడు ఆత్మహత్యకు ప్రయత్నించడం తెలిసి దళిత నేత నీలం నాగేంద్ర, రిమ్స్కు వెళ్లి దాడి పూర్వాపరాలను విచారించారు. బాధితుడికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఐదు లక్షల బాకీ కి ఇల్లు, మూడున్నర ఎకరా పొలం రాయించుకుని, అది చాలదన్నట్టు



ఇంకా డబ్బు గుంజాలని అధికార తెలుగుదేశం పార్టీని, పోలీసుల్ని ఉపయోగించి దళిత యువకుడి పై పోలీస్ స్టేషన్లోనే దాడి చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు చంద్రబాబు ముఠాపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. ఎస్సై ఫిరోజ్ను సస్పెండ్ చేయాలన్నారు. పోలీస్ స్టేషన్లు అంటే రక్షణ నిలయాలని, చంద్రబాబు చెప్పుకుంటున్న మంచి ప్రభుత్వంలో ఆ రక్షణ నిలయాల్లోనే దళితులపై దాడులు జరుగుతున్నాయని, ఈ ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించాలన్నారు.

# విజయవాడ వరద బాధితులకు నాదయోగ సాంస్కృతిక సేవా సంస్థ, ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ

### పూర్వ విద్యార్థుల సంస్థ సాయం









(షణ్ముఖ వెలుగు, విజయవాడ, సెప్టెంబర్ 23)

నాదయోగ సాంస్కృతిక సేవాసంస్థ డి ఎస్ ఓ పూర్వ విద్యార్థులు విజయవాడ వరద బాధితులకు చీర, లుంగీ, టవల్ దుప్పట్లు పంపిణి కార్యక్రమం డాక్టర్స్ కాలనీ ప్రాంతంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ పూర్వ విద్యార్థులు, నాద యోగ సంస్కృతిక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో డీఎస్ఓ పూర్వ విద్యార్థి నాయకురాలు గంగాభవాని, నాదయోగ సాంస్కృతిక సంస్థ ఫౌండర్ నాగవర్ధిని వరద బాధితులకు చీర, లుంగీ, టవల్ దుప్పట్లును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ వరదల్లో చిక్కుకుని సర్వం కోల్పోయిన వారికి ఉడతాభక్తిగా చిన్న సాయం చెయ్యడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కూడా ఇతోధికంగా వారికి సాయం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో నాదయోగ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ నవీన్ చెట్టి, డీఎస్ఓ పూర్వ విద్యార్థి నాయకులు టి నరసింహారావు, శ్రీనివాస్, నారాయణరెడ్డి, లక్ష్మి, నాదయోగ కార్యదర్శి స్వాతి శ్రీధర్, ఉప కార్యదర్శి ప్రజ్ఞ, సభ్యులు నూక తోటి శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. తాము చేపట్టిన ఈ చిరు సహాయ కార్యక్రమానికి సహకరించిన మిత్రులు త్రినేత్ర అపార్ట్మెంట్ ప్రెసిడెంట్ గద్దె శ్రీనివాసరావు, బి శ్రీదేవి, శిరీష, సాకేత్, తదితరులు పాలమాని ప్రసాద్, మద్దిశెట్టి నాగరాజు, లావణ్య, సర్నాల సురేష్, కే దుర్గ పి పద్మ లక్ష్మి తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, సెప్టెంబర్ 23)

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వందరోజుల పాలనకు సంబంధించి ప్రజలకు తెలియజేయడానికి "ఇది మంచి ప్రభుత్వం" కరపత్రాలు పంపిణీ కార్యక్రమం సోమవారం అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలో నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను అందజేసి, స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో షేక్ బడావలి, ఈసువలి, లగ్గిశెట్టి అంజయ్య,మౌలాలి,మందా మాథ్యూస్,కరిముల్లా, దావీదు, కాలేషా, అజ్మతుల్లా,మందా రవి, రాంబాబు ,మందా రూబేను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## 25న అవోపా ఉచిత కంటి, పంటి ఆయుర్వేద మెగా వైద్య పరీక్షా శిబిరం

### కాకుబాళ్ నగేష్‌చే కరపత్రం విడుదల



(షణ్ముఖ వెలుగు, ఆదోని, సెప్టెంబర్ 23)

ఆదోని పట్టణంలో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరగని రీతిలో 15 మంది డాక్టర్లతో 35 మంది స్టాఫ్‌తో రెండు మెడికల్ కాలేజీలు మూడు పెద్ద ఆసుపత్రుల అనుసంధానంతో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి (అవోపా ), వామ్, ఆధ్వర్యంలో శాంతిరాం ఆస్పత్రి, పూర్ణిమ మెడికల్ కాలేజ్, నిసర్గ ఆయుర్వేద ఆస్పత్రి , ఎన్టీఆర్ వైద్య సేవ(ఆరోగ్య శ్రీ) సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబళ్ నాగేష్ సౌజన్యంతో ఉచిత కంటి పరీక్షల శిబిరం,అర్హులైన వారికి, డాక్టర్ సలహా మేరకు ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత దంత పరీక్షల శిబిరం , అర్హులైన వారికి 2000/- వరకు విలువైన ఉచిత దంత వైద్య పరీక్షలు, ఎక్స్ రే, మందులు, ఉచిత ఆయుర్వేద శిబిరం, జె. పరీక్షలు మందుల పంపిణీ ఈ సెప్టెంబర్ 25న బుధవారం ఆదోని పూల బజార్ వాసవి కళ్యాణ మండపం నందు జరుగుతుందని ఆదోని పట్టణ అవోపా అధ్యక్షుడు వంకదారు శ్రీనాథ్ గుప్తా తెలిపారు. ఈ శిబిరంలో ఎన్నో రకాల చర్మం, జుట్టు సమస్యలు , స్త్రీ సంబంధిత సమస్యలు, థైరాయిడ్ గర్భాశయ సమస్యలు, ఫిషర్ మలబద్ధకం, వెన్నెముక సమస్యలు ఆర్థరైటిస్, మొదలగు సమస్యలకు వృత్తి నైపుణ్యం గల 8 మంది ఆయుర్వేద డాక్టర్లతో ఉచిత పరిష్కార మార్గాలు, అవసరమైన వారికి మందులు అందజేయబడతాయని శిబిర దాతలు కాకుబాళ్ నగేష్ అన్నారు. ఇందుకు సంబంధించిన కరపత్రం అవోపా వారు వైట్ హౌస్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ఆదోని పట్టన అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్ గుప్తా, సెక్రటరీ డైమండ్ రఘు కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, సభ్యులు, వెంకటేష్ బాబు అంజి విజయ్ రత్నయ్య, అవోపా , వామ్ మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతా, సంగీత, శ్రీదేవి, గీత, హిమబిందు, అనుష మొదలగు సభ్యులు పాల్గొన్నారు.

## మార్కాపురం డీఎస్పీని కలిసిన రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ తిరుమల శెట్టి వీరయ్య

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం మున్సిపాల్టీ, సెప్టెంబర్ 23)

మార్కాపురం డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన యూ నాగరాజును వారి కార్యాలయము నందు రాష్ట్ర కాపు జేఏసీ కన్వీనర్ తిరుమల శెట్టి వీరయ్య వారికి అభినందనలు తెలుపుతూ మార్కాపురం పట్టణంలో నాలుగు వీధులలో ట్రాఫిక్ సమస్య ఎక్కువైనందువలన దశలవారీగా ఈ సమస్యను క్రమబద్ధీకరించవలసినదిగా కోరారు.



# పిడుగుపాటుకు 11 మేకలు మృతి

(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 23)
మండలంలోని సన్నమూరులో పిడుగుపాటుకు 11 మేకలు మృత్యువాత పడ్డాయి. మండలంలోని అంకేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సన్నమూరు గ్రామంలో సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగు పడి 11 మేకలు మృతి చెందగా, మరో మూడు మేకలు కళ్ళు పోయాయని బాధితుడు వాడపల్లి మీరావలి తెలిపారు.



ఉరుములు, మెరుపులు సమయంలో తాను ఒకపక్క చెట్టు కింద మేకలు ఉండడంతో పిడుగు పడి మేకలు అక్కడకక్కడే మృతి చెందాయన్నారు. తాను ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు మీరావలి వివరించారు.

# వైసీపీ విధ్వంసం సృష్టించిన చోటు నుంచే అభివృద్ధి పనులకు పునాదులు

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల, సెప్టెంబర్ 23)



వైసిపి నాయకులు విధ్వంసం సృష్టించిన చోటు నుంచే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు పునాదులు పడుతున్నాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం రెంటచింతల మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ వెళ్లి రహదారిలో ముఖద్వార నిర్మాణానికి ఎమ్మెల్యే జూలకంటి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పలుగు చేత పట్టి ముఖద్వారానికి పునాదులు తవ్వారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ టిడిపి హయాంలో రెంటచింతల మండల కేంద్రంలో కోట్లాది రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేశారని అందులో భాగంగానే పోలీస్ స్టేషన్ కు సమీపంలో ముఖద్వారాన్ని నిర్మించారని వైసీపీ దుండగులు ఆ ముఖద్వారాన్ని ధ్వంసం చేయడం ఆనాడు ప్రజలందరూ గమనించినప్పటికీ వారి దౌర్జన్యానికి గుండాయిజానికి ఎదురు నిలిచేందుకు భయపడ్డ రోజులను ప్రజలు గుర్తుకు చేసుకోవాలన్నారు. నేడు ఎన్డీఏ కూటమి హయాంలో అభివృద్ధి ధ్యేయంగా గ్రామాలలో, పట్టణాలలో మౌలిక సదుపాయాల కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. తమ పాలనలో విధ్వంశాలకు తావు లేదని ఎవరైనా విధ్వంసాలకు పాల్పడాలని ప్రయత్నిస్తే వారికి చరమగీతం పాడుతామని హెచ్చరించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# 25న కలెక్టరేట్ వద్ద "తాళిబజావ్"

## నిరసన తెలియజేయనున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)



రాష్ట్రంలో ఎన్డీఏ భాగస్వామ్య పక్షం 100 రోజుల పాలనలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి "సూపర్ సిక్స్ పథకాలను "అమలు పరచకుండా కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీ నిర్ణయం మేరకు పిసిసి చీఫ్ వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారం ఈనెల 25వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రమైన ఒంగోలులోని కలెక్టరేట్ ఎదుట "తాళిబజావ్" పేరిట నిద్రవాస్తలో ఉన్న ప్రభుత్వాన్ని మేలుకొలిపేందుకు ! నిరసన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఒంగోలు నగర కాంగ్రెస్ అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి ప్రకటనలో తెలిపారు. మరి ముఖ్యంగా 2024 శాసనసభ, పార్లమెంటు స్థానాల్లో మన పార్టీ తరపున అభ్యర్థులుగా పోటీ చేసిన వారు ప్రధాన భాద్యత తీసుకొని తమ, తమ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఎక్కువ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొనే విధంగా కృషి చేయాలని కోరుతున్నాం. అలాగే ఎన్ఎస్‌యుఐ,యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, కిసాన్ సెల్, ఐ ఎన్ టి యు సి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ డిపార్ట్మెంట్స్ సేవాదళ్. లీగల్ సెల్, ప్రొఫెషనల్ సెల్, పంచాయతీరాజ్, ఆర్టిఐ సెల్, జిల్లా నాయకులు తమ, తమ విభాగాల నుంచి ఎక్కువ మందిని సమీకరించి కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలన్నారు.

**కార్యకర్తలతో సమావేశం**

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిలరెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమం అనంతరం మధ్యాహ్నం 3. గంటలకు జిల్లా పార్టీ కార్యాలయంలో ఒంగోల్ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు , ముఖ్య నాయకులు ప్రత్యేకంగా సమావేశం కావడం జరుగుతుందన్నారు. తప్పనిసరిగా పాల్గొని తమ సలహాలు, సూచనలు తెలియజేయాలని కోరారు.

# నేషనల్ సెమినార్‌కు ఏ.కే.యూ ఆక్వాకల్చర్ విద్యార్థులు

## అభినందనలు తెలిపిన ఉప కులపతి ప్రొఫెసర్ మూర్తి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)
ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల నందు ఎమ్మెస్సీ ఆక్వా కల్చర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు నాలుగు రోజుల పాటు కేరళ రాష్ట్రం లోని కొట్టాయం యూనివర్శిటీ లో జరిగే జాతీయ సదస్సుకు హాజరు అయ్యేందుకు సోమవారం సాయంత్రం ఏ.కే.యూ.ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని గౌరవ పూర్వకంగా కలుసు కొని మాట్లాడారు. కొట్టాయం సైన్స్ యూనివర్శిటీ మంచి పేరు తెచ్చుకున్న యూనివర్శిటీ అని, అటువంటి యూనివర్శిటీలో జరిగే జాతీయ సదస్సుకు తమ విద్యార్థులు హాజరు అవుతూ ఉండటం శుభ పరిణామం అన్నారు. సదరు సదస్సులో అత్యుత్తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి యూనివర్శిటీకి మంచి పేరు తేవాలని వి.సి. ప్రొఫెసర్ మూర్తి విద్యార్థులను ఆశీర్వదించారు. విద్యార్థులకు నాయకత్వం వహిస్తున్న ఏ.కే.యూ.ఆక్వా కల్చర్ డిపార్టుమెంటు అధ్యాపకులు డాక్టర్ సురేష్, అశ్వర్థ నారాయణ తదితరులకు పలు సూచనలు, సలహాలను అంద జేసిన వి.సి.ప్రొఫెసర్ మూర్తి ఆల్ ద బెస్ట్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించు కొని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు కూడా జాతీయ సదస్సుకు హాజరు అవుతున్న విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు శుభాభినందనలు తెలిపారు. కేరళ రాష్ట్రం లోని కొట్టాయం యూనివర్శిటీ లో జరిగే జాతీయ సదస్సుకు హాజరు అవుతున్న విద్యార్థినీ విద్యార్థుల వెంట ఆక్వా కల్చర్ డిపార్టుమెంటు అధ్యాపకులు డాక్టర్ సురేష్,అశ్వర్థ నారాయణ తదితరులు ఉన్నారు.

# పారిశుధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిబిరం

## పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టెంబర్ 23)



స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా సోమవారం మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో పట్టణ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ దయానందిన జీవితంలో పరిశుద్ధ కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే బ్రహ్మ రెడ్డి అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో పారిశుద్ధ్య కార్మికులు డాక్టర్ల సేవలు మరువలేనివి అన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికులు కృషి అమోఘమని అన్నారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఆరోగ్యని పదులపరుచుకోవాలని సూచించారు. పారిశుద్ధ్య కార్మికులకు వేతనాల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి త్వరలోనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు శిబిరం నిర్వాహకులను ఎమ్మెల్యే జూలకంటి అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు, తెలుగుదేశం నాయకులు మద్దిగప్పు చిన్న వెంకటరామిరెడ్డి, జూలకంటి అక్కిరెడ్డి, డాక్టర్లు ఉదయభాను, కెపి చారి, రేవతి, రాణి, దినేష్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 23వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)
తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న " ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు , ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ఆదేశానుసారం 23వ డివిజన్‌లోని అరవపాలెం, దండుపాలెం ఏరియాలలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు ఆర్ల వెంకటరత్నం , ఒంగోలు పార్లమెంట్ ఐటిడిపి ప్రధాన కార్యదర్శి గోపు వీరాంజనేయులు , సచివాలయం అడ్మిన్ బలరామి రెడ్డి , వార్డ్ పోలీసు చిరుతోటీ దీపిక , ఏఎన్ఎం, , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం

## త్వరలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, సెప్టెంబర్ 23)
ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని ప్రజల కలలు సాకారం చేసే దిశగా అడుగులు వేస్తున్న ప్రభుత్వం అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం రెంటచింతల మండల పరిధిలోని పశర్లపాడు గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయిన సందర్భంగా ప్రభుత్వం చేసిన పలు సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ పెన్షన్లను నాలుగు వేలకు పెంచామన్నారు. నియోజకవర్గ స్థాయిలో నిరుద్యోగ యువకులకు ఉపాధి కల్పించేందుకు కార్పొరేట్ సంస్థల తోటి మెగా జాబ్ మేళా నిర్వహించి సుమారు 800 నిరుద్యోగులకు అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇప్పించమన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు జాబ్ మేళాలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. ప్రజలపై సైకో ముఖ్యమంత్రి వేసిన చెత్త పన్నును సైతం తొలగించామన్నారు. గత పాలకులు ఖజానా పై మోపిన ఆర్థిక భారాలను భరించుకుంటూనే ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలుచేసి తమది ప్రజా ప్రభుత్వమని నిరూపిస్తామన్నారు.

# రాజ భాష హిందీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 23)
ప్రకాశం జిల్లా- కంభం పట్టణంలోని మన్నాన్ ఫంక్షన్ హాల్లో సోమ వారం నాడు రాజభాష హిందీ దినోత్సవ కార్యక్రమాన్ని సత్య రామా రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు మహబూబ్ ఖాన్, అర్ధవీడు మండల విద్యాశాఖాధికారి సత్తార్, బేస్తవారిపేట మండలం విద్యాశాఖా ధికారి విద్యాశాఖ అధికారి కాశయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే రాజభాష ఇది దినోత్సవాన్ని నిర్వహించాలని, 9,10వ తరగతుల పాఠ్యాంశాలను కుదించాలని మ, 10 సెక్షన్లు దాటితే అదనంగా ఉపాధ్యాయున్ని నియమించాలని, హిందీ భాషను ప్రాథమిక స్థాయి నుంచి పాఠశాలలో పరిచయం చేయాలని చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా హిందీ ఉపాధ్యాయ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ మెర్రి.పిచ్చయ్య, అధ్యక్షుడు సుభాని, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, హిందీ ప్రచార సభ నిర్వహకులు మధుసూదన్ రెడ్డి, కార్యనిర్వహకులు కాశింవలి, భాస్కర్, సునీల్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# గొట్లగట్టులో ఇది మంచి ప్రభుత్వం





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, సెప్టెంబర్ 23)



మండలంలోని గొట్లగట్టులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెరికె సుఖదేవ్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మూరబోయిన బాబురావు యాదవ్ మాట్లాడుతూ గడిచిన 100 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. దీపావళి పండుగ నుంచి ఉచిత గ్యాస్ సిలెండర్ల హామీ నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఆర్థిక సంక్షోభం ఉన్నా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏ శ్రీనివాసమూర్తి, ఏపీవో బులెన్‌రావు, ఏపీఎం గోపాలకృష్ణ , వ్యవసాయ ప్రత్యేక అధికారి, పశువైద్యాధికారిని వి రాజ్యలక్ష్మి, ప్రసన్న రంగ లక్ష్మి, హౌసింగ్ ఏఈ బాలు నాయక్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, విఆర్ఓ దిలీప్ కుమార్, తెలుగు యువత నాయకుడు మువ్వా కాటమరాజు, టిడిపి నాయకులు కాశిరెడ్డి, పరిటాల సుబ్బయ్య, తాతిరెడ్డి భాషపతి నాయుడు, అంకాల రోశయ్య, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి , భీమాంజనేయరెడ్డి, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

## అనుమతి లేని మద్యం అధిక ధరలకు విక్రయిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, సెప్టెంబర్ 23)

ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలించి, అధిక రేట్లకు మద్యం అమ్ముతున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి అనిల్‌కుమార్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ పనిలో భాగంగా ఎస్ఐ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ క్రమంలో మద్దలకట్ట గ్రామానికి చెందిన వ్యక్తి మద్యాన్ని అధిక రేటు అమ్ముకునే ఉద్దేశంతో అక్రమంగా మద్యాన్ని తరలిస్తుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 35 క్వార్టర్ బాటిల్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాలలో అక్రమ మద్యం వ్యాపారం చేసే వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

**తదనుగుణంగా వైద్యాధికారులు పని చేయాలి**

**రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్**









(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 23)

రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా వైద్యాధికారులు సమర్థవంతంగా పనిచేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వైద్యులకు సూచించారు. సోమవారం ఉదయం మంత్రి గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలసి కనిగిరి కమ్యూనిటి వైద్యశాలను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అత్యవసర సేవా విభాగంను, ఎక్స్ రే రిజిస్ట్రేషన్ గదిని, ఎన్ టి ఆర్ వైద్య సేవల కౌంటర్ ను, కాన్పులు, పిల్లల వార్డులను ,నవజాత శిశు సంరక్షణ కేంద్రం తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలపై ఆరా తీశారు. వైద్య సేవలో ఏమైనా లోపం ఉందా, వైద్యులు సక్రమంగా చూస్తున్నారా, ఆస్పత్రిలో చేరిన తర్వాత మీకు ఆరోగ్యం ఎలా ఉంది అని వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఈ సందర్భంగా మంత్రి వైద్యులకు సూచించారు. మంత్రి వెంట ఆర్డిఓ జాన్ ఇర్విన్, ఎస్ఐ టి శ్రీరామ్, మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, వైద్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులతో గుంటూరు రేంజ్ ఐజీ, జిల్లా ఎస్పీ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేర నిర్మూలనలో సమర్ధవంతంగా పనిచేస్తున్నారని జిల్లా ఎస్పీని గుంటూరు రేంజ్ ఐజీ అభినందించారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో నెల్లూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రధమస్థానం సాధించారు. అంతేకాకుండా ముత్తుకూరు పరిధిలో జరిగిన దోపిడీ కేసును గంటల వ్యవధిలో చేధించుటలో అద్భుతంగా పనిచేసారు. నాయకత్వ పటిమ, మంచి వృత్తినైపుణ్య లక్షణాలు ఉన్నాయని, ఇదే విధంగా పనిచేయాలని ప్రశంసించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా, సమాజంలో పరిస్థితులను బట్టి పోలీసులు విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో గంజాయి సమూలంగా నిర్మూలించాలని, మూలాలతో సహా చేధించాలని ఆదేశాలు ఇచ్చారు. తద్వారా రాబోయే బావితరాల పిల్లలకు మంచి భవిష్యత్, సమసమాజ నిర్మాతలు కావాలని సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశాలు.. అన్ని కోణాలలో శోధించి, తప్పిపోయిన వారిని తల్లిదండ్రులకు అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు. మహిళలు, బాలికలు, వృద్దుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ట్రాఫిక్ పైదృష్టి సారించాలని, ప్రతి ఒక్కరూ సంక్లిష్ట ప్రదేశాలను గుర్తించి, దత్తతు తీసుకొని ట్రాఫిక్ నియంత్రించాలని సూచించారు. హైవేపై బ్లాక్ స్పాట్ లను గుర్తించి, ప్రమాదాలను నివారించాలని ఆదేశాలు.. సీసీ కెమెరాలను అన్ని మారు మూల ప్రాంతాలు, గ్రామాలు, శివారు ప్రాంతాలలో, షాప్ లు, పట్టణాలు, అపార్ట్మెంట్ లలోని ప్రజలకు అవగాహన కల్పించి, తప్పక ఏర్పాటు చేసుకునేలా చూడాలని సూచించారు. రౌడీ షీటర్స్ అందరికి తప్పకుండా కౌన్సిలింగ్ ఇవ్వాలి. నిఘా పెట్టాలి. కేసులు ఉన్న వ్యక్తులను బైండోవర్ చేయాలని ఆదేశించారు. పోక్సో, అనుమానాస్పద మరణాలు, వరకట్న వేధింపుల మరణాలు, ఇతర కేసులపై సమీక్ష నిర్వహించాలని సూచించారు. దోపిడీ, దొంగతనం కేసులలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చేధించాలని ఆదేశాలు. జిల్లాలో కుల, మత విద్వేషాలు లేకుండా పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి, ప్రశాంతవాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం జిల్లా యస్.పి. మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితోనే ఇవన్ని సాధించామని, ఇదే స్ఫూర్తి, సామర్ధ్యంతో ముందుకెళ్ళాలని సూచించారు. జిల్లాలో చోటు చేసుకున్న, పెండింగ్ గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలలో విచారణ గురించి సర్కిల్ వారీగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎన్ఫోర్స్మెంట్ బలోపేతం చేయాలని ఆదేశాలు.. పోలీసు సిబ్బంది, అధికారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. నవరాత్రులు, దీపావళి పండుగ సమయాలలో టపాకాయల తయారీ, నిల్వ విషయంలో నిబంధనలు పాటించేలా చూడాలని ఆదేశాలు ఇచ్చారు. పగటి పూట,రాత్రి వేళ గస్తీలను పటిష్టంగా అమలుపరచాలని, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలన్నారు. పల్లె నిద్ర, విలేజ్ విజిట్ తప్పక చేయాలని, ఆయా గ్రామస్తులకు సైబర్ నేరాలు,ఇతర చట్టాలపై అవగాహన కల్పిస్తూ, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా అధికారులకు అమూల్యమైన సలహాలు, సూచనలు అందించిన ఐజీకి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులకు ఎటువంటి సమస్యలు ఉన్నా తెలపాలని స్వయంగా గ్రీవెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లాలో పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పోక్సో , రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, 174 సీఆర్‌పీఎస్ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్, డిపిఓ కు సంబంధించి పెండింగ్ రిప్లై ఫైల్స్, పెండింగ్ , ఎబీడబ్యూ&ఎస్, ఎన్‌డీ పీఎస్ కేసులలో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఐజీతో పాటు జిల్లా యస్.పి, అడిషనల్ యస్.పి. (అడ్మిన్) సీహెచ్ సౌజన్య, అడిషనల్ యస్పీ (ఏఆర్)శ్రీనివాసరావు, లీగల్ అడ్వైజర్ శ్రీనివాసరెడ్డి, సబ్ డివిజన్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రత కాపాడడమే లక్ష్యం

**తిరుమల లడ్డు తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించారు**

**తిరుమలలో టెండర్ నిబంధనలు తుంగలో తొక్కిన గత ప్రభుత్వ పాలకులు**

**అనుభవం లేని కంపెనీలకు టెండర్లు ఇచ్చారు**

**తిరుమలలో నాణ్యత లేని ఆహారపదార్థల వినియోగం**

**లడ్డు తయారీలో జరిగిన తప్పును మన్నించమని దేవదేవుని వేడుకుంటూ**

**అన్ని ఆలయాల్లో సంప్రోక్షణ, శుద్ధి కార్యక్రమాలు**

**రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల కలియుగ ప్రత్యక్షద్కెవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను కాపాడడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఉదయం ఆత్మకూరు పట్టణం తూర్పువీధిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అలఘునాథస్వామి ఆలయ సంప్రోక్షణ పూజా కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదురోజులుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిన్నది వాస్తవమని, దీనికి కారణం గత ప్రభుత్వ పాలకులే అన్నారు. తిరుమలలో 2022 నుంచి టెండరు నిబంధనలు మార్చి నిబంధనలను తుంగలో తొక్కి గత ప్రభుత్వ పాలకులు ఇష్టానుసారంగా వ్యవహరించారని మండిపడ్డారు. మూడేళ్లు అనుభవం ఉన్న కంపెనీలకు టెండర్లు ఇవ్వాల్సి ఉన్నా ఆ నిబంధన పక్కన పెట్టి ఏడాదిలోపు ఉన్న కంపెనీలకు టెండర్లు ఇచ్చారన్నారు. భక్తులు పరమ పవిత్రంగా భావించే శ్రీవారి లడ్డు ప్రసాదంలో ఉపయోగించే అన్ని ఆహార పదార్ధాలు నాణ్యతలేనివి వినియోగించారన్నారు. రోజుకి టిటిడిలో 15వేల కేజీల నెయ్యిని ఆహారపదార్థాల తయారీకి వాడాల్సి వుందని, వివిధ రాష్ట్రాల్లోని డెయిరీల ద్వారా సుమారు 35500 ఆవుల నుంచి ఒక్కొక్క ఆవు నుంచి రోజుకి సుమారు 10లీటర్ల పాలు వస్తేనే ఈ నెయ్యి తయారవుతుందని మంత్రి చెప్పారు. ఈ లెక్కలను పట్టించుకోకుండా, నిబంధనలు లేకుండా, క్వాలిటీ చెక్ లేకుండా, ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేకుండా ఇష్టానుసారంగా టెండర్లు ఇచ్చారన్నాని గత ప్రభుత్వ పాలకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లడ్డు తయారీలో వాడే నెయ్యిలో వివిధ జంతువుల కొవ్వు ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టు వచ్చాయని మంత్రి చెప్పారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించినట్లు, త్వరలోనే నివేదికలు సీఎంకు అందిస్తామని ఆయన చెప్పారు. కిలో 550 రూపాయలు ఉన్న ఆవు నెయ్యిని రూ. 300 కు ఇస్తామంటే ఆ నాణ్యత ప్రమాణాలను చూడకుండానే ప్రసాదంలో వినియోగించారన్నారు. భక్తులను దోపిడీ, మోసం చేయడమే లక్ష్యంగా గత ప్రభుత్వ పాలన కొనసాగిందన్నారు. తిరుమలలో జరిగిన అపచారం నుంచి మన్నించమని భగవంతుని ప్రార్థిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆలయాల్లో మహా సంప్రోక్షణ, ఆలయ శుద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తాను వెంకటగిరి పోలేరమ్మ దర్శించుకుని ఈ ఉపద్రవం నుంచి కాపాడాలని వేడుకున్నట్లు, తిరుమల శ్రీవారిని దర్శించుకుని ఇంకా ఏమైనా తప్పులు జరిగాయా అని అధికారులతో చర్చిస్తామన్నారు. తిరుమల ఆలయ పవిత్రత కాపాడడమే లక్ష్యంగా ప్రక్షాళనకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి చెప్పారు.





## కార్మికుల శ్రమను దోపిడీ చేసే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

**జి.ఓ కాపీలను దగ్ధం చేసిన ఐఎఫ్‌టియు నాయకులు**

**ఏఐకెఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డిపి పోలయ్య**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపులో భాగంగా సెప్టెంబర్ 23నబ్లాక్ డే నిరసనలకు పిలుపు కు మద్దతుగా సోమవారం స్థానిక సైదాపురం మండలం కేంద్రం లో బస్ స్టాండ్ సెంటర్ లో భారత కార్మికసంఘాల సమాఖ్య(ఐ.ఎఫ్.టి.యు)ఆధ్వర్యంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి డిపి పోలయ్య ఆద్వర్యం లో రోడ్డు పై రాస్తారోకో ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా డిపి పోలయ్య మాట్లాడుతూ కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడులుగా చేయడాన్ని వ్యతిరేకిస్తూ సైదాపురం సెంటర్‌లో ఆ జీఓ కాపీలను దగ్ధం చేశారు. కేంద్రంలో వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ ప్రజల సంపదయిన ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు ఈ దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. అందులో భాగంగానే 2020 సెప్టెంబర్ 23న కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా విభజించి , కార్మిక హక్కులను హరించేందుకు జీఓలను విడుదల చేయడం దారుణమని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సెప్టెంబర్ 23న బ్లాక్ డే ప్రకటించి, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చిందని తెలియజేశారు. ప్రభుత్వరంగసంస్థలప్రైవేటీకరణను ఆపాలని, నేషనల్ మానిటైజేషన్ పైప్ లైన్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కార్మికులందరికీ కనీసం వేతనం రూ.26,000 రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కార్మికులకు హయ్యర్ పెన్షన్ విధానాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ఈపీఎస్ పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 9000 రూపాయలకు తగ్గకుండా చెల్లించాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడి ,ఆశ, మధ్యాహ్న భోజనం ,ఐకెపి విఓఏ ,వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ స్కీమ్ లలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్లను కార్మికులుగా గుర్తించి చట్టాలను అమలు చేయాలని దేశవ్యాప్త కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు కె చెంగ ల్ రావు,ఎం కిష్టయ్య, ఏ ఐ కె ఎం ఎస్ జిల్లా నాయకులు పందిటి వెంకటయ్య,శీనయ్య,ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు మమత లు పాల్గొన్నారు.

# వెంకటగిరి పోలేరమ్మ జాతరకు ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలి

- 25న మధ్యాహ్నం 3 గంటల నుంచి 26 న రాత్రి 7 గంటల వరకు డ్రై డే
- మద్యం దుకాణాలు బంద్
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్
- అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలి
- ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ
- బందోబస్తు, భద్రత చర్యలు పకడ్బందీగా ఉండాలి
- ఎస్పి సుబ్బరాయుడు
- పోలేరమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు సమన్వయంతో చర్యలు చేపడుతున్నాం
- సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా



(షణ్ముఖ వెలుగు, తిరుపతి, సెప్టెంబర్ 23)

వెంకటగిరి పోలేరమ్మ జాతర ప్రశాంత వాతావరణంలో జరిగేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చేపట్టి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం జరిగేలా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వెంకటగిరి పింజలి వీరయ్య కళ్యాణ మండపం నందు కలెక్టర్ గారు స్థానిక వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా ఐఏఎస్, మునిసిపల్ చైర్మన్ నక్కా భానుప్రియ, ఎంపీపీ తనూజా రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులతో కలిసి వెంకటగిరి పోలేరమ్మ జాతర ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వెంకటగిరి పోలేరమ్మ జాతర వైభవంగా నిర్వహించేందుకు సంబంధించి శాఖల విభాగాలు ప్రణాళిక బద్ధంగా ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనే అవకాశం ఉందని, ప్రశాంత వాతావరణంలో అమ్మవారి దర్శనం జరిగేలా చూడాలని తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా సంబంధిత శాఖలు సమన్వయంతో అప్రమత్తంగా ఉండాలని అన్నారు. క్యూ లైన్ నియంత్రణ, కంట్రోల్ రూం ఏర్పాటుతో పర్యవేక్షణ, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, పోలీస్ బందోబస్తు, మెడికల్ క్యాంపులు ఏర్పాటు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచడం, త్రాగు నీరు ఏర్పాటు తగినంత ఉండాలని, విద్యుత్తు సరఫరా లో అంతరాయం లేకుండా జనరేటర్ ఏర్పాట్లు చూడాలని, ఫైర్ సేఫ్టీ, బ్యారికేడ్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ అనౌన్స్మెంట్, రవాణా సౌకర్యం, హెల్ప్ డెస్క్ తదితర ఏర్పాట్లు పూర్తి స్థాయిలో ఉండాలి అని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్, పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాట్లపై మునిసిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతర ముగింపు



రోజులలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని వారికి ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 25న మధ్యాహ్నం 3 గం. నుండి 26 న రాత్రి 7 గం. ల వరకు డ్రై డే మద్యం దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ ఏర్పాటు ఉండేలా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ రాష్ట్ర ప్రభుత్వం తరపున పోలేరమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారు అని అన్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణరెడ్డి గారు కూడా రానున్నారని తెలిపారు. దర్శనం కోసం వచ్చే సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా దర్శన ఏర్పాట్లు ఉండాలని కల్పించాలని తెలిపారు. గతంలో కన్నా రేట్లు తగ్గించి రూ.300, రూ.100 మరియు ఉచిత దర్శనం వంటి ఏర్పాటుతో పాటు విఐపి క్యూ లైన్ ఏర్పాటుతో 4 క్యూ లైన్లు ఏర్పాటు ఉంటుందని తెలిపారు. ప్రజలు అమ్మవారిని దర్శించుకుని వారి కృపకు పాత్రులు



కావాలని కోరారు. ఎస్పీ మాట్లాడుతూ సుమారు 1245 మంది బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, 104 సీసీ కెమెరాల ఏర్పాటుతో కంట్రోల్ రూం ద్వారా పర్యవేక్షణ చేస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించనున్నామని, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బాణాసంచాలు ఈ నెల 25న రాత్రి 7 నుండి రాత్రి 9 వరకు పాత బస్ స్టాండ్ సమీపంలో ఆరుబయట నందు మాత్రమే కాల్చడానికి అనుమతి అని తెలిపారు. సబ్ కలెక్టర్ గూడూరు మాట్లాడుతూ అన్ని శాఖలను సమన్వయము చేసుకుని పోలేరమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు రవి మనోహరాచారి, గూడూరు డిఎస్పీ రమణ కుమార్, జిల్లా దేవదాయ శాఖ అధికారి రామకృష్ణారెడ్డి, వెంకటగిరి మునిసిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, జిల్లా అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ వర్కర్స్‌కు మెగా మెడికల్ క్యాంప్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)

ఒంగోలు నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్నా స్వచ్ఛ హి సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 24వ తేదీన ఉదయం 9నుంచి సాయంత్రం 4గంటల వరకు నగర పాలక సంస్థ కార్యాలమునందు గల ప్రాంగణమందు మునిసిపల్ శానిటేషన్ వర్కర్స్, వారి కుటుంబ సభ్యుల కోసం ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ వారి సహకారంతో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించున్నట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మెగా క్యాంపు మెడికల్ క్యాంపు నందు ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్ నుంచి గుండె వ్యాధి నిపుణులు, చర్మవ్యాధి నిపుణులు ,స్త్రీ , ప్రసూతి వైద్య నిపుణులు, ఎముకలకు సంబంధించిన వైద్య నిపుణులు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్లు పాల్గొంటారు. మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్ అందరూ కూడా తప్పనిసరిగా ఈ మెగా మెడికల్ క్యాంపు ఉపయోగించుకోవాలని కమిషనర్ కె వెంకటేశ్వరరావు తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వైద్య పరీక్షలు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 23)

వైద్య ఆరోగ్య శాఖ, పట్టణ ప్రాథమికఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పురపాలక పారిశుధ్య కార్మికులకు పురపాలక సంఘం కార్యాలయం నందు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్, కమిషనర్ డానియేల్ జోషఫ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి ఆరోగ్య సమస్యలు ఏర్పడకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షల కోసం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సూపరెండెంట్ ఎముకల నిపుణులు డాక్టర్ షేక్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సేవలు ఎంతో విశిష్టమైనవని వారి సేవలను కొనియాడుతూ ఆరోగ్యం పై అవగాహన కలిగించారు. ఉచిత వైద్య శిబిరంలో వివిధ విభాగాలలో వైద్య నిపుణులు పారిశుధ్య కార్మికులను పరీక్షించి వైద్య సలహాలు అందించి మందులు పంపిణి చేశారు. కార్యక్రమంలో మార్కాపురం ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యులు చర్మం వ్యాధి నిపుణులు డాక్టర్ ఉమాదేవి, చెవి ముక్కు గొంతు నిపుణులు డాక్టర్ రాంబాబు, జనరల్ మెడిసన్ వైద్యులు డాక్టర్ హరీష్, డాక్టర్ ప్రియర్శా నందా, శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,శానిటరీ సెక్రటరీలు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మంద్రు రమేష్ బాబు,జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, ఆరోగ్య సిబ్బంది,పురపాలక సంఘం సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# మొక్కల సంరక్షణకు ట్రీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయండి

## కమిషనర్ సూర్యతేజ




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాలలో భాగంగా నగర వ్యాప్తంగా నాటుతున్న మొక్కల సంరక్షణకు తప్పనిసరిగా ట్రీ గార్డులను వినియోగించాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ అధికారులను ఆదేశించారు. స్థానిక 20 వ డివిజన్ ఇందిరా నగర్, కావేరి అవెన్యూ ప్రాంతంలో మొక్కలకు నూతనంగా ఏర్పాటు చేసిన ట్రీ గార్డులను కమిషనర్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "ఏక్ పేడ్ మాకే నామ్" అనే ఆశయంతో ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతతో తమ పరిధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేందుకు కృషి చేయాలని సూచించారు. పర్యావరణ హితం కోసం ప్రజలంతా స్వచ్ఛందంగా హరిత విప్లవంలో భాగం కావాలని కమిషనర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ ఎస్.ఈ సంపత్ కుమార్, ఈ.ఈ చంద్రయ్య, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

# వర్షపు నీటి సంరక్షణ, నిర్మాణం పై అవగాహన





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 23)

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారము కనిగిరి పట్టణంలో వర్షపు నీటి సంరక్షణ నిర్మాణం ప్రాముఖ్యతపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్ మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణ ప్రాముఖ్యత నిర్మాణాలపై ప్రజల అవగాహన చైతన్యం కలిగించేందుకే జల శక్తి అభియాన్ కార్యక్రమం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ అనేది వర్షపు నీటిని సేకరించి, పునర్వినియోగం కోసం నిల్వ చేసే ప్రక్రియని అన్నారు. ఇది మునిసిపల్ నీటి సరఫరాల కోసం డిమాండ్‌ను తగ్గిస్తుందని మరియు వరదలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది కాబట్టి, నీటిని ఉపయోగించడానికి ఇది ఒక స్థిరమైన మార్గం అని తెలిపారు.కార్యక్రమంలో భాగంగా రోడ్లు, పాదాచారులు నడిచే మార్గాలు,డివైడర్లు చుట్టూ శుభ్రపరచినారు. కార్యక్రమంలో శానిటరీ సెక్రటరీలు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఎన్ జి ఓ ప్రతినిధి మంద్రు రమేష్ బాబు, కనిగిరి మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అభినందన



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)

సూర్య శ్రీ దివ్యంగుల చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు అన్నారు. సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆరవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని జరిగిన ఉత్తమ సేవా పురస్కార కార్యక్రమాల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఐటీసీ కాంట్రాక్టర్ మండవ మురళీకృష్ణ నేతృత్వంలో స్థాపించిన సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ దివ్యాంగుల జీవితాలలో వెలుగులు నింపిందని పేర్కొన్నారు. పేద విద్యార్థులకు, అనారోగ్యంతో బాధపడే వారికి, ఏ ఆసరాలేని ఎంతోమంది నిరుపేదలకు ఆర్థికంగా సాయం చేయటం గొప్ప సేవా కార్యక్రమం అని పేర్కొన్నారు.ఆరు సంవత్సరాలుగా నిర్విరామంగా పేదల సేవలో తరిస్తున్న సూర్య శ్రీ చారిటబుల్ ట్రస్ట్ కు ప్రభుత్వపరంగా కూడా సహకారాన్ని అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయమని ఆయన పేర్కొన్నారు. సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ తో పాటు మరెన్నో సేవా సంస్థలుఒంగోలులో పేదలకు సాయం చేయటంఅభినందనీయమని అన్నారు. కార్యక్రమానికి ట్రస్టు సలహాదారులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ,మున్సిపల్ మాజీ జడ్పీ చైర్మన్ నూకసాని బాలాజీ,కమిషనర్ కోడూరి వెంకటేశ్వరరావు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి అర్చన, ఎన్నారై మింది శ్రీనివాసరావు,ఐటీసీ సీనియర్ మేనేజర్ గోబాల్ కన్నన్, అన్నదాత కామేశ్వరరావు (ప్రాసమణి ) ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ చాపల వంశీకృష్ణ, మహిళా అభ్యుదయ సమితి అధ్యక్షురాలు టి అరుణ,మాజీ మహిళా కమిషన్ నెంబర్ టి రమాదేవి, రిటైర్డ్ అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ పాటిబండ్ల వీరాంజనేయులు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మారేళ్ల సుబ్బారావు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షుడు కొల్లా మధు బాబు, ప్రజా గాయకులు నూక తోటి శరత్ బాబు కార్పొరేటర్ మలగా రమేష్ సూర్యశ్రీ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ సర్దార్ భాష చైర్మన్ షెహనాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న పలు సేవా సంస్థలైన సరోజ ఫౌండేషన్, కాకతీయ సేవా సమితి, శివమ్ ఫౌండేషన్, బొమ్మరిల్లు ఉమా మనోవికాస కేంద్రం, సారా ఫౌండేషన్, తదితర సంస్థలకు ఉత్తమ సేవ పురస్కారాలు అందజేశారు.



## అడిగిన వెంటనే కనిగిరికి 100 విద్యుత్ స్తంభాలు

### మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 23)

కనిగిరి పట్టణంలో శిధిలావస్థకు చేరి పాడైపోయిన విద్యుత్ స్తంభాల స్థానంలో నూతనంగా 100 విద్యుత్ స్తంభాలు కావాలని కనిగిరి పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి సోమవారం మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్ కనిగిరి పట్టణంలో 100 విద్యుత్ స్తంభాలను మంజూరు చేస్తూ విద్యుత్ శాఖ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. రెండు రోజుల్లో 100 విద్యుత్ స్తంభాలు కనిగిరికి వస్తాయని మంత్రి మంత్రి గొట్టిపాటి తెలిపారు. అడిగిన వెంటనే మున్సిపాలిటీలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యుత్ స్తంభాలు రెండు రోజుల్లో వచ్చేలా ఆదేశాలు ఇవ్వడం అభినందనీయమని, కనిగిరి మున్సిపాలిటీ ప్రజల తరపున మంత్రి గొట్టిపాటికి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వం - మంచి ప్రభుత్వం

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 23)

ఇది ప్రజలు కోరుకున్న ప్రభుత్వమని, మంచి ప్రభుత్వమని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు. సోమవారం సాయంత్రం ఒంగోలు నగరంలోని 2వ డివిజన్, ముక్తినూతలపాడు నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ ఇది ప్రజలు కోరుకున్న మంచి ప్రభుత్వమని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి వారి సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 100 రోజులలో అమలు చేసిన పథకాలు వివరించడంతో పాటు ప్రజల సమస్యలు



తెలుసుకోవడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జనార్దన్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెంచిన పింఛన్లు, అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, 16,500 టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, నైపుణ్యాభివృద్ధి సెంటర్ల ఏర్పాటు వంటి 5 ప్రధాన అంశాలపై తొలి సంతకాలు చేశారని ఎమ్మెల్యే జనార్దన్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో పార్లమెంట్ అధ్యక్షులు



నూకసాని బాలాజీ, మేయర్ గంగాడ సుజాత, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, కమిషనర్ కే. వెంకటేశ్వరరావు,పలువురు ప్రజా ప్రతినిధులు, పలు డివిజన్ల టిడిపి నాయకులు, ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు, పెద్ద సంఖ్యలో ప్రజలు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రజల దార్శనికపత్రాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ ఆనంద్

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

స్వర్ణాంధ్ర ఏ 2047 ప్రజల దార్శనిక పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ 2047 సంవత్సరం నాటికి భారతదేశం సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యంలో భాగంగా , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు కోసం సాధించవలసిన ప్రగతి గురించి రూపొందించబడిన దార్శనిక పత్రమన్నారు. ప్రజలందరూ అభివృద్ధి ప్రక్రియలో భాగస్వాములైతే సరైన ప్రణాళికల ద్వారా మరింత మెరుగైన సేవలు




అందించే అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి దీనిపై పలు రకాల వేదికల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. దార్శనిక పత్రంలో ముద్రించిన క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా ప్రజలందరూ తమ ఆలోచనలను పంచుకుని సలహాలు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ , డిఆర్వో లవన్న, సిపిఓ రాజు, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 23)

పేదల సంక్షేమమే కర్తవ్యం గా అర్హులందరికీ పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అందజేస్తామన్నారు. సోమవారం కనిగిరి మండలంలోని తుమ్మకుంట పంచాయితీ నడింపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పోస్టర్స్‌ను సచివాల ఉద్యోగులు, వీఆర్వో రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, వెల్ఫేర్ వీరబ్రహ్మం, ఓబుల్‌రెడ్డి, కాశయ్య, టిడిపి నేతలు ఇండ్ల రామకృష్ణ, కంపెనీ శ్రీనులు ఇంటింటికి వెళ్లి అతికించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఎవరు చేయని విధంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజుల్లో వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల నుండి ఇది మంచి ప్రభుత్వం అని ఒక గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామన్నారు. గతంలో పెన్షన్లు కొందరికి మాత్రమే ఇచ్చే వాళ్ళని నేడు కుల మత ప్రాంతా భేదాలు లేకున్నా అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ ఇస్తున్నామన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా వచ్చే దీపావళి నాటికి అర్హత ఉన్న ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఇచ్చే కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. మహిళలు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణానికి సంబంధించి త్వరలో విధి విధానాలు రూపొందించి అమలు చేయడం జరుగుతుందన్నారు.

## నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేను కలిసిన నెల్లూరు నగర కార్పొరేటర్లు

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)



రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి కార్యాలయంలో సోమవారం నెల్లూరు నగరం 10వ డివిజన్ కార్పొరేటర్ కిన్నర్ ప్రేమ్ కుమార్ వారి తండ్రి కిన్నెర్ ప్రసాద్ మరియు 6వ డివిజన్ కార్పొరేటర్ మద్దినేని శ్రీధర్ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు.

# తిరుమల లడ్డు మహా ప్రసాదం పవిత్రమైంది

### తప్పు ఎవరు చేసినా క్షమించి ప్రజలందరిని కాపాడండని అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు
### అపవిత్ర దీక్ష అంటూ ఒక పాపి మరింత పాపం మూట కట్టుకుంటుంది
### జనసేన పార్టీ నాయకులు గునుకుల కిషోర్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, సెప్టెంబర్ 23)

జనసేన జాతీయ మీడియా ప్రతినిధి, నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఆధ్వర్యంలో హిందూ ధర్మాన్ని కాపాడండి... కలుషితమైన లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వుతో అపవిత్రం జరిగింది...తప్పెవరిదో మమ్మల్ని క్షమించి ప్రజల్ని కాపాడండి అంటూ పవన్ కళ్యాణ చేస్తున్న దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ నాయకులు నెల్లూరు మాగుంట లే ఔట్ ,శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం నందు వెంకటేశ్వరుని విగ్రహానికి లడ్డు ప్రసాదం పాల అభిషేకం చేసి పూజలు సలిపి లడ్డు ప్రసాదాన్ని నైవేద్యంగా భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గునుకుల కిషోర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా మహా



ప్రసాదంగా భావించి లడ్డు ప్రసాదం అపవిత్రమైంది. ఇంతటితో ఆగక వందల సంవత్సరాలుగా హిందువులు ఎదురు చూస్తున్న అయోధ్య వరకు వ్యాపించింది. అయోధ్య ప్రారంభోత్సవానికి తిరుమల నుంచి లక్షల లడ్డు అదే నెయ్యితో కలిపి ఇవ్వడం తో అపరాధం అక్కడి వరకు పాకింది. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దేవాలయ కమిటీలో అన్య మతస్థులకు చోటు ఇవ్వరాదని. హిందూ సనాతన ధర్మాన్ని కాపాడాలని పవన్ కళ్యాణ్ జనసేన నాయకులు పదేపదే తెలిపినప్పటికీ లెక్కచేయక పాపాన్ని మూటగట్టుకున్నారు. సెక్యులర్ దేశంలో ఎవరి మతాన్ని వాళ్ళు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉంది.హిందువులందరూ గళం విప్పి మతాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తూ వారి గళంపించవలసిందిగా కోరుకున్నారు. అధ్యక్షులు వారు 11 రోజులు చేస్తున్న దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా జనసేన నాయకులు జనసైనికులు దేవాలయంలో పూజలు జరిపి దైవ ప్రార్ధనతో తమ మద్దతును తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్ కమిటీ సభ్యులు మల్లికార్జున యాదవ్, జనసేన ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కుమార్ కోర్ కమిటీ సభ్యులు, అడ్వకేట్ శ్రీరామ్,కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, నూనె రుషి యాదవ్, ఐటీ వింగ్ కో జిల్లా ఆర్డినేటర్ నక్కల శివకృష్ణ, నాగిశెట్టి మురళీకృష్ణ, బెల్లపు సుధా మాధవ్, పిల్లేల సురేంద్ర, అనిల్, ఈగి సురేష్, వీర మహిళలు కోలా విజయలక్ష్మి, నాగరత్నం, హసీనా, ఆలియా, హైమ, నందిని, తదితరులు పాల్గొన్నారు.